


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 209, పేజీలు - 08

సోమవారం, డిసెంబర్ 9, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



## తెలంగాణ తల్లి మార్పు
# మూర్ఖత్వం

### - బీఆర్ఎస్ ఎల్పీ సమావేశంలో కేసీఆర్

**తెలంగాణ తల్లి రూపం మార్చడంపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్పందించారు. 'కాంగ్రెస్ ప్రభుత్వానిది మూర?పు చర్య ఇది ప్రభుత్వాలు చేయాల్సిన పనులు ఇవేనా.?' అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ ఎల్పీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశాలకు హాజరవ్వాలని అంశాల వారీగా ప్రభుత్వాన్ని నిలదీయాలని దిశానిర్దేశం చేశారు.**

- నేడు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్న కాంగ్రెస్ సర్కారు
- విగ్రహం రూపంపై కేసీఆర్ విమర్శలు
- తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్పు అవివేకంతో కూడిన చర్య
- మార్చుకుంటూ పోతే ఎలా అంటూ ప్రశ్న.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ ఏర్పడి ఏడాది గడిచిన సందర్భంగా నేడు సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న విషయం తెలిసిందే. అయితే గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాదని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్తగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తుండటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. కాగా తెలంగాణ తల్లి విగ్రహం మార్పుపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్పందించారు. నేడు శీతాకాల అసెంబ్లీ సమావేశాలు

2లో..



## రైతుల ఛలో ఢిల్లీ ఆందోళన

- శంభు సరిహద్ద వద్ద ఉద్రిక్తత- రైతులపై టియర్ గ్యాస్ ప్రయోగించిన పోలీసులు
- పలువురు రైతులకు గాయాలు - 'ఛలో ఢిల్లీ' కార్యక్రమం విరమించుకున్న రైతులు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** రైతుల ఛలో ఢిల్లీ ఆందోళన ఉధృతమవుతోంది. పంజాబ్, హర్యానాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో శంభు సరిహద్దు పాయింట్ వద్దకు చేరుకంటున్నారు. ఆదివారం మధ్యాహ్నం 101 మంది రైతుల బృందం పంజాబ్, హర్యానాల మధ్య ఉన్న శంభు సరిహద్దు పాయింట్ కు చేరుకోగానే ఢిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. పొరుగు రాష్ట్రాల నుంచి ఢిల్లీకి వచ్చే సరిహద్దుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. రైతులకు ఢిల్లీలోకి అంత ఈజీగా ఎంట్రీ ఇవ్వకుండా ఉండేలా రాష్ట్ర సరిహద్దు పాయింట్లలో ఇనుప కంచె ఏర్పాటు చేశారు. రోడ్డుపై అయితే మేకులు, పదునైన వస్తువులు పెట్టి రైతులను అడ్డుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కనీస మద్దతు ధరకి చట్టపరమైన హామీ ఇవ్వడం సహా పలు డిమాండ్‌లు నేరవేర్చుకోవడం

2లో..

## తక్కువ ధరకే ఇంటర్నెట్

### - టీ ఫైబర్, మీ సేవ యాప్ సేవలు ప్రారంభం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తక్కువ ధరకే ఇంటర్నెట్ సదుపాయం కల్పించే టీ ఫైబర్ సేవలను ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదివారం ప్రారంభించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రజా విజయోత్సవాల్లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. టీ ఫైబర్ ద్వారా మొబైల్, కంప్యూటర్, టీవీ వినియోగించవచ్చని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు.

2లో..

## అమ్మకు వందనం అని
# సున్నం పెట్టారు

- శనివారం రాష్ట్రంలో మెగా పేరెంట్-టీచర్ సమావేశాలు
- తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించిన వైసీపీ అధినేత జగన్
- పేరెంట్-టీచర్ సమావేశాలు ఎప్పటినుంచో జరుగుతున్నాయని వెల్లడి
- ??కూటమి ప్రభుత్వం పేరుమార్చి ప్రచారం చేసుకుంటోందని ఆగ్రహం
- సిగ్గనిపించడం లేదా? అంటూ ఫైర్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శనివారం నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌పై మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ప్రతి స్కూల్లో జరిగే పేరెంట్స్ కమిటీ సమావేశాల పేరు మార్చి, ఆ సమావేశాలు ఏదో ఇప్పుడే జరుగుతున్నట్టుగా హంగామా చేస్తున్నారని వైఎస్ జగన్ విమర్శించారు. పేరెంట్స్ మీటింగ్‌ను చంద్రబాబు ప్రచార వేదికలుగా మార్చుకున్నారన్న వైఎస్ జగన్ కూటమి ప్రభుత్వం చేస్తున్న స్టంట్స్ చూస్తుంటే ఆశ్చర్యమేస్తోందంటూ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో విద్యావ్యవస్థకు ఏం చేశామనే

2లో..

# టీడీపీలో చేరికల సైడ్ ఎఫెక్టులు

### - వైసీపీని ఖాళీ చేయాలనుకుని పార్టీలో చిచ్చు పెట్టుకుంటున్నారా.?

**అమరావతి (ప్రశ్న న్యూస్)** వైసీపీ బలహీనం చేయాడానికి స్ట్రాటజిక్ గా ఆ పార్టీకి చెందిన కీలకనేతల్ని, క్లీన్ ఇమేజ్ ఉన్న వారిని చేర్చుకునేందుకు ఆ పార్టీ హైకమాండ్ ప్లాన్ చేసుకుంటోంది. అయితే పార్టీ క్యాడర్ మాత్రం సహకరించేందుకు సిద్ధంగా లేదు. ఎవర్నీ పార్టీలో చేర్చుకోవాల్సిన అవసరం లేదని నిర్మోహమాటంగా చెబుతున్నారు. దీంతో చేరాలనుకున్న వారిని కూడా కొంత కాలం ఆగండి అని ఆపేస్తున్నారు. వైసీపీని నిర్వీర్యం చేయాలంటే నేతల్ని లాగేయాలని టీడీపీ హైకమాండ్ అనుకుంటోంది. వారు వస్తే తమ అవకాశాల్ని ఎక్కడ తన్నుకుపోతారోనని క్యాడర్ వ్యతిరేకిస్తోంది. పార్టీ నేతల మాటల్ని కాదని ఎవర్నైనా చేర్చుకంటే పరిస్థితి తారుమారవుతుందని టీడీపీ పెద్దలు కూడా వేచి చూడాలనుకుంటున్నారు.

**- ఆళ్ల నాని చేరిక వాయిదా**

ఏలూరు జిల్లాలో కీలక వైసీపీ నేత, మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని తెలుగుదేశం పార్టీలో చేరాలనుకున్నారు. ఆయన వైసీపీకి రాజీనామా చేసి చాలా కాలం అయింది. ప్రస్తుతం ఏ పార్టీలో లేరు.టీడీపీ అధినేతతో సంప్రదింపులు జరిపి లైన్ క్లియర్ చేసుకున్నారు. పార్టీలో చేరేందుకు ముహూర్తం ఖరారు చేసుకున్నారు. కానీ ఏలూరు టీడీపీ నేతలు మాత్రం ఆపేశారు. ఆయన వద్దని తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేయడంతో చేరికలు ఆగిపోయాయి. ఆయన అవసరం లేకుండా భారీ మెజార్టీ సాధించామని ఇప్పుడు ఆయన చేరిక వల్ల సమస్యలు వస్తాయని పార్టీ బలోపేతం కాకపోగా వర్గాలుగా మారిపోతుందని ఎమ్మెల్యే స్థాయి నేతలు అభ్యంతరం వ్యక్తం చేయడంతో అంతా ఆగిపోయింది.

2లో..

## విపక్షాల చార్జిషీట్లను
# రిప్రజెంటేషన్ గా భావిస్తున్నాం

### - చార్జిషీట్ లో ప్రజా అంశాలుంటే పరిశీలిస్తామని వెల్లడి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడాది పాలనను విమర్శిస్తూ బీఆర్ఎస్ నేత హరీశ్ రావు చార్జిషీట్ విడుదల చేయడం తెలిసిందే. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెల నుంచే తమను విమర్శిస్తున్నారని, ఇప్పుడు ఏడాది పూర్తి కాగానే చార్జిషీట్ అంటున్నారని మండిపడ్డారు. అయితే, ఈ చార్జిషీట్ ను విపక్షాలు తమకు ఇచ్చిన రిప్రజెంటేషన్ గా భావిస్తామని అన్నారు. అందులోని అంశాలు ప్రజలకు

2లో..

# అబ్బురపరిచిన ఎయిర్ షో

### - వీక్షించిన రేవంత్, మంత్రులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహించిన ఎయిర్ షో ఆకట్టుకుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఎయిర్ షోను ప్రారంభించారు. సీఎంతో పాటు అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొం గులేటి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఎయిర్ షోను వీక్షించారు. 15 సర్య కిరణ్ విమానాలతో చేసిన విన్యాసాలు సందర్శకులకను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఎయిర్ షోను తిలకించేందుకు భారీ ఎత్తున నగరవాసులు ట్యాంక్‌బండ్ వద్దకు చేరుకున్నారు. కాగా, సీఎం రేవంత్ రెడ్డి నల్ల కళ్లజోడు పెట్టుకుని గోధుమ రంగు టీ షర్టులో స్మార్‌లుక్‌లో ఈ కార్యక్రమంలో దర్శనమిచ్చారు. మరోవైపు, ఎయిర్ షోకు సినీ హీరోయిన్లు మీనాక్షి చౌదరి, అంజలితోపాటు మరికొందరు సినీనటులు హాజరయ్యారు. ఇక, హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో హ్యాండీక్రాఫ్ట్స్, ఫుడ్ స్టాళ్లు ఏర్పాటు చేశారు. కాగా, ఐమ్యాక్స్ గ్రౌండ్స్‌లో గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ మ్యూజికల్ కాన్సర్ట్ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. పెద్ద ఎత్తున

2లో..

# తెలంగాణలో కొత్త చట్టం

### - ధరణి పోర్టల్‌పై మంత్రి పొంగులేటి కీలక ప్రకటన



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ధరణి పోర్టల్‌లో తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక ప్రకటన చేశారు. రైతులకు మరింత మేలు జరిగేలా దీన్ని అభివృద్ధి పర్చునున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో ఈ పోర్టల్‌ను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేస్తామని అన్నారు. ధరణి పోర్టల్ ప్రక్షాళన కోసం ఇదివరకే ఓ నిపుణుల కమిటీని ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కమిటీ ఇచ్చిన అన్ని సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని, సిఫారసులకు అనుగుణంగా

# రేవంత్ పాలనలో ఒట్లు, తిట్లు తప్ప ఏం లేవు

### - రేవంత్ ఏడాది పాలనపై చార్జిషీట్ విడుదల




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తమ ఏడాది పాలనపై ఓవైపు అధికార కాంగ్రెస్ విజయోత్సవాలు జరుపుకుంటుంటే విపక్ష బీఆర్ఎస్, బీజేపీ పక్షాలు ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ చార్జిషీట్లు విడుదల చేస్తున్నాయి. తాజాగా, బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు కూడా రేవంత్ ఏడాది పాలనపై చార్జిషీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ పాలన రైతుల సంక్షేమానికి రాహుకాలం అని, వ్యవసాయానికి గ్రహణం అని అభివర్ణించారు. అధికారంలోకి రాగానే రుణమాఫీపై మొదటి సంతకం పెడతానని హామీ ఇచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక హామీని నిలుపుకోలేదని ఆరోపించారు. కనిపించిన దేవుడి మీదల్లా ఒట్లు పెట్టి నాలుగు కోట్ల ప్రజలను మోసం చేయగలిగినోడికి మూడు కోట్ల దేవతలను మోసం చేయడం పెద్ద విషయమా? అని హరీశ్ రావు విమర్శించారు.

"బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఎంత ధాన్యం పండిందన్నది దాచినా దాగని సత్యం. 2014-15లో 68 లక్షల టన్నుల వరి

2లో..

# రేషన్ బియ్యంపై నోరువిప్పిన ద్వారంపూడి

### - సంచలన వ్యాఖ్యలు వెల్లడి



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో తీవ్ర కలకలం రేపుతున్న కాకినాడ పోర్టు రేషన్ బియ్యం అక్రమ రవాణాపై విమర్శలు ఎదుర్కొంటున్న వైసీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి నోరు విప్పారు. తన కుటుంబం బియ్యం అక్రమ రవాణా చేస్తోందంటూ వచ్చిన ఆరోపణలకు కౌంటర్ ఇవ్వడంతో పాటు అసలు రేషన్ బియ్యం వ్యవహారంలో ఎవరెవరి పాత్ర ఉందో ఆయన చెప్పేశారు. ఈ వ్యవహారంలోకి పవన్ కళ్యాణ్ తో పాటు ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ నూ లాగారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాతో తనకు, తన కుటుంబానికి సంబంధము లేదని వైసీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. గతంలో కాకినాడ పోర్టుతో పాటు వివిధ పోర్టుల నుంచి విదేశాలకు బియ్యం రవాణా జరిగేదని, కానీ వైసీపీ అధికారంలోకి వచ్చాక కాకినాడ పోర్టు నుంచి 98 శాతం బియ్యం రవాణా అయ్యేలా చేశామని, దీని వల్ల కాకినాడలో

2లో..

ప్రజాప్రశ్న

హైదరాబాద్, సోమవారం 9, డిసెంబర్ 2024

# రైతుల ఛలో ఢిల్లీ ఆందోళన

కోసం రైతులు కాలినడకన దేశ రాజధాని ఢిల్లీకి పాదయాత్ర చేస్తున్నారు. గతంలోనూ వ్యవసాయ చట్టాలు తెచ్చిన సమయంలో ఢిల్లీలో కొన్ని రోజులపాటు రైతులు దీక్షలు, ఆందోళనలు చేపట్టడం తెలిసిందే. రైతులను ఉగ్రవాదుల్లా ట్రీట్ చేస్తారా అంటూ రైతు నేతలు, సామాజిక కార్యకర్తలు, కోర్టులు సైతం ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశాయి. సీనియర్ పోలీస్ అధికారి పీటీఐతో మాట్లాడుతూ 'రైతుల ఆందోళన పిలుపుతో ఢిల్లీ పోలీసులు అప్రమత్తంగా ఉన్నారు. సింఘూ సరిహద్దులో పోలీసులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. పెద్ద సంఖ్యలో పోలీసుల్ని ఇక్కడ మోహరించి రైతులను ఇక్కడే నిలువరించే ప్రయత్నం చేస్తున్నాం. అయితే శంబు సరిహద్దు వద్ద పరిస్థితిని బట్టి మరికొందరు పోలీసులతో బందోబస్తు పెంచుతాం అన్నారు. సరిహద్దుల్లో, సెంట్రల్ ఢిల్లీలో భద్రతా ఏర్పాట్ల వల్ల ట్రాఫిక్ సమస్య తలెత్తే అవకాశం ఉందన్నారు. ముందుకు చొచ్చుకువస్తున్న రైతులపై పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. పోలీసులకు, రైతులకు మధ్య జరిగిన తోపులాటలో పలువురు రైతులు గాయపడ్డారు. రైతులను నిలువరించేందుకు పోలీసులు భారీ సంఖ్యలో మోహరించారు. రైతులు కూడా కదం తొక్కుతుండడంతో పరిస్థితి ఎటు దారితీస్తుందన్న దానిపై ఆందోళన నెలకొంది. అయితే, పరిస్థితిని అంచనా వేసిన రైతులు 'ఛలో ఢిల్లీ' కార్యక్రమం విరమించుకున్నారు. కొందరు రైతులు గాయపడిన నేపథ్యంలో, ముందుకు వెళ్లకపోవడమే మంచిదని రైతు సంఘాల నేతలు నిర్ణయించుకున్నారు.

# తక్కువ ధరకే ఇంటర్నెట్

ఈ సేవలను పరిశీలించి మరింత సౌకర్యవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. టీ ఫైబర్ ద్వారా సంగారెడ్డి జిల్లా శ్రీరాంపూర్ వాసులతో ఆయన మాట్లాడారు. మీ సేవ మొబైల్ యాప్‌ను కూడా మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఇందులో కొత్త సేవలను అందుబాటులోకి తెచ్చారు. రైతులకు రుణమాఫీ, బోనస్ కోసం మొబైల్ అప్లికేషన్ ప్రారంభించినట్లు తెలిపారు మంత్రి శ్రీధర్ బాబు. యాడ్ఎక్స్ హెచ్డిఎఫ్సి బ్యాంక్ రైతు రుణాలను రెండు రోజుల్లోనే పొందేలా యాప్ తీసుకువచ్చామన్నారు. మొబైల్‌లోనే మీ సేవ సర్వీసులు పొందేలా యాప్ రూప కల్పన చేశారు. మీ సేవలో మరో తొమ్మిది రకాల సర్వీసులను ప్రభుత్వం యాడ్ చేసినట్లు తెలిపారు. గ్యాప్ సర్టిఫికేట్.. సిటిజన్ నేమ్ చేంజ్ వంటి తొమ్మిది రకాల అంశాలను కొత్తగా అందుబాటులోకి తెచ్చామని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. ఇన్ని రోజులు ఫిజికల్‌గా వెళ్లి తీసుకునే అంశాను ఇక నుంచి మీ సేవ యాప్ నుంచే పొందే అవకాశం కల్పించామని మంత్రి తెలిపారు. అన్ని విభాగాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసి అభివృద్ధి ముందుకు సాగించాలని పని చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. డ్రగ్స్ కట్టడికి విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించేలా మిత్రా యాప్ రూపొందించామని మంత్రి తెలిపారు. చిన్న, మధ్య తరగతి సంస్థలను ఎంకరేజ్ చేయాలని పదేళ్ల తర్వాత కొత్త ఎంఎస్ఎంఈ పాలసీ తీసుకువచ్చామని చెప్పారు.

# విపక్షాల చార్జిషీట్లను రిప్రజెంటేషన్ గా భావిస్తున్నాం

సంబంధించినవి అయితే వాటిని పరిశీలిస్తామని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ వేర్వేరు కాదని, ఒక్కటే అని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొత్తల్లో ప్రభుత్వం ఎలా నడుస్తుంది? అంటూ పిల్లి శాపనార్థాలు పెట్టారని వెల్లడించారు. ప్రభుత్వాన్ని కూలగొడతామన్నారని, ఆ రెండు పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తున్నాయని పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు.

# రేషన్ బియ్యంపై నోరువిప్పిన ద్వారంపూడి

ఎంతో మంది లారీ ఓనర్లు బాగుపడ్డారన్నారు. తన తమ్ముడు బియ్యం ఎగుమతి చేస్తాడని ద్వారంపూడి తెలిపారు. ఏపీలో పయ్యావుల కేశవ్ వియ్యంకుడు బియ్యం ఎగుమతి చేయడం లో నెంబర్ 1 అని ద్వారంపూడి వెల్లడించారు. రేషన్ బియ్యం సప్లై చేసే వాళ్ళ దగ్గర స్థానిక ఎమ్మెల్యే 5 లక్షలు తీసుకుంటున్నాడని, అందుకే పవన్ కళ్యాణ్ దీనిపై ఇంతగా మాట్లాడారని ఆయన పేర్కొన్నారు. కాకినాడ బియ్యం రవాణాపై సిట్ విచారణ వేయాలని, దానికి అభ్యంతరం లేదని ద్వారంపూడి తెలిపారు. ఆరు నెలల నుంచి రేషన్ బియ్యం ఎందుకు కంట్రోల్ చేయలేక పోయారని ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. రేషన్ బియ్యం చాలా చిన్న వాళ్ళు ఎగుమతి చేస్తారని, ఎగుమతిదారులకి దీంతో సంబంధము ఉండదని ద్వారంపూడి తెలిపారు. ప్రభుత్వం దాని మీద దృష్టి పెట్టాలన్నారు. రేషన్ బియ్యం పేరు చెప్పి ఇష్టం వచ్చినట్లు వాగుతున్నారని, తమ కుటుంబం రేషన్ రైస్ వ్యాపారం లో లేదని ద్వారంపూడి వెల్లడించారు. గతంలో తాము బియ్యం వ్యాపారంలో ఉన్నామని, ఏ మచ్చ లేదని తెలిపారు. కానీ ప్రస్తుతం రచ్చ చేసి బియ్యం ఎగుమతులను నాశనం చేసేసారని ద్వారంపూడి వాపోయారు. కరోనా సమయంలో కాకినాడ నుంచి బియ్యం వెళ్లకపోతే కొన్ని దేశాలు బియ్యం లేక చనిపోయేవన్నారు. గతంలో ఢిల్లీ సింగపూర్, బీహార్ నుంచి ఎగుమతి దారులు ఇక్కడికి వచ్చేవారన్నారు.

# రేవంత్ పాలనలో ఒట్లు, తిట్లు తప్ప ఏం లేవు

పండితే 2023-24లో 1.68 కోట్ల మెట్రిక్ టన్నుల వరి పండింది. 2014-15లో 1.31 కోట్ల ఎకరాలు ఉన్న సాగు విస్తీర్ణం 2023-24 నాటికి 2.22 కోట్ల ఎకరాలకు పెరిగింది. ఇదంతా ఎవరి వల్ల సాధ్యమైందో రేవంత్ రెడ్డి చెప్పాలి" అని నిలదీశారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో రోడ్డెక్కని రంగం అంటూ లేదని, విద్యార్థుల నుంచి అవ్వా తాత వరకు అన్ని వర్గాల వారిని రోడ్ల మీదికి తెచ్చిన గొప్పదనం రేవంత్ ప్రభుత్వానికే దక్కుతుందని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి దావోస్ కు వెళ్లి అక్కడ కూడా తన అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నాడని, ఆయన మాట్లాడిన భాషకు అర్థం ఏమిటో ఆ దేవుడికే తెలియాలని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. రేవంత్ ఊసరవెల్లిలా రంగులు మార్చుతాడని, లగచర్ల రైతుల దెబ్బకు భయపడి ఇప్పుడు ఇండస్ట్రియల్ కారిడార్ అని మాటమార్చుతున్నాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి ఉపాధి కల్పనపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే కేటీఆర్ చెప్పినట్టు కల్వకుర్తిలో ఆయనకున్న 500 ఎకరాలను ఇచ్చేయాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణలో కొత్త చట్టం

తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఈ పోర్టల్ నిర్వహణ బాధ్యతను నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసి)కి బదిలాయించనట్లు చెప్పారు. అలాగే తెలంగాణ రికార్డ్స్ ఆఫ్ రైట్ 2020 చట్టంలో లోపాలను సరిదిద్దనున్నట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ఈ చట్టంలో మార్పులు చేస్తామని, కొత్త ఆర్ఓఆర్ చట్టం 2024ను ఈ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభలో ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. కొత్త ధరణి యాప్, ఆర్ఓఆర్ చట్టం వల్ల మేలు జరుగుతుందని పునరుద్ఘాటించారు. రైతులు, భూములు ఉన్న ఆసాములు, ప్రజలకు భరోసా, భద్రత కలిగించేలా ధరణిలో మార్పులు ఉంటాయని పొంగులేటి హామీ ఇచ్చారు. దశలవారీగా కొన్ని మార్పులను తీసుకొచ్చామని పేర్కొన్నారు. గతంలో పోర్టల్‌లో ఉండే 33 మాడ్యుళ్లల్లో ఏదైనా ఒకదాంట్లో మార్పులు చేయాల్సి వస్తే కొన్ని సమస్యలు ఉత్పన్నం అయ్యేవని చెప్పారు. ఆ మాడ్యుల్‌లో చేసిన మార్పులు ఏమిటనేది పబ్లిక్ డొమైన్‌లో డిస్‌ప్లే అయ్యేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. గత ప్రభుత్వం ఎలాంటి సంప్రదింపులు లేకుండానే వీఆర్వో వ్యవస్థను రద్దు చేసిందని పొంగులేటి విమర్శించారు. 2004 నుంచి 2014 మధ్య కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల ఇళ్లను నిర్మించిందని అన్నారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ 2014 నుంచి 2023 మధ్య 1.52 లక్షల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించిందన చెప్పారు.

ధరణి పోర్టల్‌లో మార్పులు చేయడానికి అయిదుమంది సభ్యులతో కూడిన కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇందులో ఎం కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి రేమండ్ పీటర్, అడ్వొకేట్ సునీల్, పదవీ విరమణ చేసిన స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ బీ మధుసూదన్, చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఏ) సభ్యులు.

# అబ్బురపరిచిన ఎయిర్ షో

ప్రజలు హాజరై ఎంజాయ్ చేశారు. కాగా, ఈ కార్యక్రమాలకు భారీ స్పందన వస్తుందని ముందే అంచనా వేసిన అధికారులు పెద్ద త్తున ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

**- తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాట్ల పరిశీలన**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయ ప్రాంగణ ప్రధాన ముఖద్వారం ముందు తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టాపనకు జరుగుతున్న ఏర్పాట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రితోపాటు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేమ్ నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అమ్మకు వందనం అని సున్నం పెట్టారు

దానిపై వివరాలు వెల్లడిస్తూనే కూటమి ప్రభుత్వం విద్యావ్యవస్థను దెబ్బతీస్తోందంటూ వైఎస్ జగన్ ఆరోపించారు. వైసీపీ హయాంలో తీర్చిదిద్దిన ప్రభుత్వ పాఠశాలలను నాశనం చేస్తూ అమ్మకు వందనం పేరిట తల్లిదండ్రులకు సున్నం రాసి, వారిని దగా చేశారని వైఎస్ జగన్ మండిపడ్డారు. పాఠశాలల్లో సహజంగా జరిగే పేరెంట్స్ సమావేశాలపై పబ్లిసిటీ చేయించుకుంటున్నారని ఈ ప్రపంచంలో ఒక్క చంద్రబాబు మాత్రమే ఇలాంటివి మోసాలు చేయగలరు ఇంతటి నటనా కౌశల్యం ఆయనకే సొంతం అంటూ వైఎస్ జగన్ ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో 15,715 పాఠశాల్లో మొదటి విడత, 22,344 పాఠశాలల్లో మలివిడత నాడు-నేడు పనులన్నీ తల్లిదండ్రుల కమిటీల భాగస్వామ్యంతోనే జరిగాయని వైఎస్ జగన్ గుర్తు చేశారు. పిల్లలందరికీ ఇంగ్లిష్ మీడియంలో బోధన చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని కూడా పేరెంట్స్ కమిటీలు ఆమోదించి తీర్మానాలు చేశాయన్నారు. ఆ పేరెంట్స్ కమిటీ సమావేశాలకు కూటమి సర్కారు కొత్త టైటిల్స్ పెట్టి, తామేదో కొత్తగా చేస్తున్నామనే భ్రమ కల్పించడానికి ప్రయత్నిస్తోందని వైఎస్ జగన్ విమర్శించారు. చివరకు పేరెంట్స్ కమిటీ సమావేశాలకు దాతలనుంచి చందాలు, సామగ్రిని తీసుకోవాలని ఉత్తర్వులు కూడా జారీ చేయడం దారుణమని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇంట్లోని ప్రతి విద్యార్థికి రూ.15 వేలు ఇస్తామంటూ ఊరూరా డప్పుకొట్టారని అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా ఇప్పటివరకూ ఒక్కపైసా ఇవ్వలేదని జగన్ విమర్శించారు. వైసీపీ హయాంలో అమలు చేసిన అమ్మ ఒడి పథకాన్ని కూడా ఆపేశారని బడ్జెట్లో నిధులు కూడా కేటాయించలేదని జగన్ ట్వీట్‌లో రాసుకొచ్చారు. తల్లికి వందనం డబ్బులు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. పేరెంట్స్ కమిటీ సమావేశాల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు, డిప్యూటీ సీఎంగా పవన్‌కళ్యాణ్, విద్యా శాఖమంత్రిగా లోకేష్ అసలు దీని గురించి ఎందుకు మాట్లాడలేదంటూ వైఎస్ జగన్ నిలదీశారు. ఒక్కమాట కూడా మాట్లాడటం లేదంటే తల్లిదండ్రులకు సున్నం పెడుతున్నట్టే కదా అంటూ సెటైర్లు వేశారు. అలాగే మధ్యాహ్న భోజన పథకంపైనా వైఎస్ జగన్ విమర్శలు చేశారు. డొక్కా సీతమ్మ అనే మహా తల్లి పేరుపెట్టి స్కూళ్లలో, హాస్టళ్లలో విద్యార్థుల డొక్కమాడుస్తున్నారంటూ మండిపడ్డారు. ఆయాలకు జీతాలు కూడా ఇవ్వడం లేదని విద్యార్థులు అపరిశుభ్రమైన ఆహారం తిని ఆరోగ్యంపాడై ఆస్పత్రుల్లో చేరుతున్నారని ఆరోపించారు. విద్యాదీవెన, వసతి దీవెనలకు ఈ జనవరి వస్తే నాలుగు త్రైమాసికాలుగా ఎలాంటి చెల్లింపులు లేవని వీటికి ఏకంగా రూ.3,900 కోట్లు బకాయిలుగా పెట్టారని మండిపడ్డారు. ఇన్ని చేసి ఈ రోజు పిల్లలను ఉద్ధరిస్తున్నట్టుగా డ్రామాలు చేస్తున్నారంటూ వైఎస్ జగన్ సుదీర్ఘ ట్వీట్ చేశారు.

# టీడీపీలో చేరికల సైడ్ ఎఫెక్టులు

**- కూటమి పార్టీలతో టచ్‌లో వైసీపీ సీనియర్ నేతలు**

రాజకీయ వర్గాల గుసగుసల ప్రకారం చూస్తే వైసీపీకి చెందిన అరవై శాతం మంది సీనియర్ నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలతో చర్చలు జరుపుతున్నాయి. ఎప్పుడు గ్రీన్ సిగ్నల్ వస్తే అప్పుడు పార్టీలో చేరిపోతామంటున్నారు. కానీ క్లీన్ ఇమేజ్ ఉన్న నేతల్ని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటున్నారు. కేసులు పాలైన. గత ప్రభుత్వంలో దోపిడీకి పాల్పడిన ఎవర్నీ చేర్చుకోవాలని అనుకోవడం లేదు. పార్టీకి మేలు జరుగుతుంది అనుకున్న వారిని చేర్చుకునేందుకు కూటమి పార్టీల నేతలు ఆసక్తి చూపిస్తున్నారు.కానీ అంతర్గతంగా వ్యక్తమవుతున్న అసంతృప్తి అలా కూడా చేర్చుకోలేకపోతున్నారు.

**- టీడీపీకి ఈ చేరికల ఇష్యూ ఇబ్బందికరమే**

వైసీపీకి రాజీనామా చేసిన వాసిరెడ్డి పద్మ టీడీపీలో చేరుతున్నట్లుగా ప్రకటించారు. ఆమె ఏ నియోజకవర్గానికి చెందని నేత కాబట్టి అలాంటి వారి చేరికలపై వ్యతిరేకత ఉండదు. కానీ వైసీపీలో ఓ స్థాయిలో పని చేసి టీడీపీలో వచ్చే వారితో తమ స్థానాలకు ఎసరు వస్తుందని అనుకున్న వారు మాత్రం ఇతర నేతల్ని రానివ్వడం లేదు. పార్టీ కోసం కష్టపడిన వారిని కాదని ఇతరుల్ని పార్టీలో చేర్చుకోవాలని చంద్రబాబు ఏ మాత్రం అనుకోవడం లేదు.అందుకే చేరికల విషయంలో టీడీపీ అధినాయకత్వం ఒత్తిడికి గురవుతోంది.

# తెలంగాణ తల్లి మార్పు మూర్ఖత్వం

ప్రారంభమవుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఎర్రవెల్లిలోని తన ఫామ్‌హౌస్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహాలను కేసీఆర్ వివరించారు. ఈ క్రమంలోనే తెలంగాణ విగ్రహ మార్పుపై కేసీఆర్ స్పందించారు. తెలంగాణ తల్లి విగ్రహం మార్పు మూర?త్వమని కేసీఆర్ తెలిపారు. ఉద్యమ సమయంలో తెలంగాణ తల్లి విగ్రహం నింపిన స్ఫూర్తిని అందరికీ వివరించాలంటూ బీఆర్ఎస్ శ్రేణులకు గులాబీ బాస్ పిలుపునిచ్చారు.

ప్రజాసమస్యలు, పరిష్కారంపై ప్రభుత్వం దృష్టిపెట్టాలి కానీ ఇలా విగ్రహాలు, గుర్తుల మార్పుపై కాదంటూ సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని కేసీఆర్ పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణలో సాగుతున్న నిర్బంధ పాలనపై అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాలని అంశాలవారీగా ప్రభుత్వాన్ని నిలదీయాలంటూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ సూచించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ విడుదల చేసిన మేనిఫెస్టో ఆధారంగా వైఫల్యాలను ఎత్తిచూపాలని దిశానిర్దేశం చేశారు. రైతుబంధు ఉద్దేశం, ప్రయోజనాలను ప్రజలకు వివరించాలన్నారు. ఫిబ్రవరిలో బీఆర్ఎస్ బహిరంగ సభ నిర్వహిస్తామని కాంగ్రెస్ సర్కార్ వైఖరిని ఎండగడతామని కేసీఆర్ పేర్కొన్నారు. ఫిబ్రవరి తర్వాత బీఆర్ఎస్ కమిటీలుఏర్పాటు చేస్తామని కమిటీల ఏర్పాటు తర్వాత సభ్యత్వ నమోదు ఉంటుందని కేసీఆర్ తెలిపారు.

**కేసీఆర్ అసెంబ్లీకి వస్తారా.?**

ఇదిలా ఉంటే కొత్త ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలని తాను మౌనంగా ఉంటున్నానని పదే పదే చెప్తూ వస్తున్న కేసీఆర్ రేవంత్ రెడ్డి సర్కారు ఏడాది పూర్తి చేసుకున్న తర్వాత నిర్వహిస్తున్న ఈ శీతాకాల సమావేశాలకు ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా హాజరవుతారా లేదా అన్నది రాష్ట్రవ్యాప్తంగా చర్చనడుస్తోంది. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి అయితే దొరికిన ప్రతి వేదిక నుంచి అసెంబ్లీకి రావాలంటూ కేసీఆర్‌ను ఆహ్వానిస్తూనే ఉన్నారు.

సవాళ్ల మీద సవాళ్లు విసురుతూనే ఉన్నారు. అయితే ఆదివారం జరిగిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశంలో కేసీఆర్ చేసిన దిశానిర్దేశంతో ఈసారి సమావేశాలకు కూడా కేసీఆర్ హాజరుకారని తెలుస్తోంది. అయితే ఫిబ్రవరిలో భారీ బహిరంగ సభలో మరోసారి జనాల్లోకి వస్తారన్నది స్పష్టమైంది.

**పోటాపోటీగా విగ్రహావిష్కరణలు**

నేడు అటు అధికార కాంగ్రెస్, ఇటు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు రెండూ పోటాపోటీగా విగ్రహాలను ఆవిష్కరించనున్నాయి. సోనియాగాంధీ పుట్టినరోజు, ఏడాది ప్రజాపాలన ముగింపు సంబురాలను ఘనంగా నిర్వహించేలా సర్కారు ఏర్పాట్లు చేస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి సచివాలయంలో కొత్త విగ్రహాన్ని ఆవిష్కరించనుండగా మేడ్చల్ జిల్లా పాత కార్యాలయంలో తెలంగాణ తల్లి పాత విగ్రహాన్ని కేటీఆర్ పునరావిష్కరించనున్నారు. మరోవైపు, కేసీఆర్‌కు సైతం ప్రభుత్వం విగ్రహావిష్కరణకు రావాలని ఆహ్వానం పంపింది.

# రోడ్డంలో మంత్రి సవిత పర్యటన

**సత్యసాయి** సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలంలో మంత్రి సవిత పర్యటించారు.స్థానిక ఎంపి నిదులు 15 లక్షల రూపాయల శ్రీరాములు దేవాలయం కమ్యూనిటీ భవనం కు భూమిపూజ చేశారు.హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారథి,మండలం టీడీపీ నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.కూటపి ప్రభుత్వ హయాంలో సదుపాయాలయ కల్పనపై దృష్టి సారించినట్లు తెలిపారు.

## ఫీజు బకాయిలు చెల్లించాలని

# 10న జిల్లా కలెక్టరేట్ల ముట్టడికి తరలి రండి

**- బిసి విద్యార్థి సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వాల్ దాస్ చంద్రశేఖర్ గౌడ్ పిలుపు**

**హైదరాబాద్,** రాష్ట్రము లో 16లక్షల 75వేల మంది విద్యార్థుల స్కాలర్ షిప్ లు, ఫీజుల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముట్టడికి విద్యార్థులు పెద్ద ఎత్తున తరలి రావాలని బిసి విద్యార్థి సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వాల్ దాస్ చంద్రశేఖర్ గౌడ్ పిలుపు నిచ్చారు పీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిలు రాకపోవడంతో కళాశాలల ఫీజులు కట్టడానికి, ఉన్నత చదువులు చదువుకోవడానికి విద్యార్థులు తమ రక్తాన్ని, కిడ్నీలను అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందని చంద్రశేఖర్ గౌడ్ ఆందోళ న వ్యక్తం చేశారు.కమీషన్ల కోసం కంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్నారే తప్ప విద్యార్థు లు ఆకలి చావులకు బలవుతున్నా ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వం స్పందించకుంటే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమా న్ని మరింత బలోపేతం చేస్తామని వారు హెచ్చరించారు. మూసీ సుందరీకరణ పేరు తో రూ. లక్షన్నర కోట్ల బడ్జెట్ ను ఖర్చుచేస్తోం దని, బావిభారత పౌరులైన విద్యార్థుల భవిష్యత్ ను సుందరీకరణ చేయాలన్న ఆలోచన ప్రభుత్వానికి లేకపోవడం శోచనీయమన్నారు.

# ఇన్స్టాలో ప్రేమ వ్యవహారం నడిపిన భార్య.. రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్న భర్త

**మదనపల్లె** ఇన్స్టాలో ప్రేమ వ్యవహారం నడిపిన భార్యను భర్త రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నాడు. మదనపల్లెకి చెందిన ఓ జంట ప్రేమించి పెళ్లి చేసుకున్నారు.. వారికి పిల్లలు కూడా పుట్టారు. కానీ ఆ అమ్మాయి ఇన్స్టాగ్రాంలో మరో ఇంజనీరింగ్ యువకుడితో చాట్ చేస్తూ ప్రేమ వ్యవహారం నడిపించింది. వీరిద్దరూ ఓ చోట కలుసుకుంటున్నారని తెలుసుకున్న భర్త.. వీరిని రెడ్ హ్యాండెడ్గా పట్టుకొని దేహశుద్ధి చేశాడు.

## హనుమకొండ జిల్లాలో

# రైళ్ల రాకపోకలకు అంతరాయం

**హన్మకొండ** హన్మకొండ జిల్లాలో అదివారం రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. కమలాపూర్ మండలం ఉప్పల్ రైల్వే స్టేషన్ లో రైల్వే సిగ్నలింగ్ సమస్య తలెత్తింది. దాంతో రైళ్లు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. సిబ్బంది సిగ్నల్ వ్యవస్థ మరమ్మత్తులు చేసారు. హుజూరాబాద్-పరకాల ప్రధాన రహదారిపై రైల్వే గేట్ కారణంగా వాహనాలు నిలిచిపోయాయి. గంట సేపు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

# తెలంగాణ పల్లెల్లో ఇంటర్నెట్ విప్లవం..




పల్లెలే దేశాభివృద్ధి సూచికలు. ఒక దేశం పురోగతిని గ్రామీణ ప్రాంతల్లో ప్రజల జీవన పరిస్థితులు నిర్వచిస్తాయి. తెలంగాణ ఏర్పాటు తరువాత రాష్ట్రం రాష్ట్రం అనేక రకాలుగా ప్రగతి సాధించింది అనేది నిజం. రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం, మౌళిక సదుపాయాల కల్పన రంగాలలో మార్పు స్పష్టంగా కనిపిస్తుంది. రేవంత్ రెడ్డి సర్కార్ దీనిని ముందుకు తీసుకువెళుతోంది. ఈ క్రమంలో తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ విప్లవాన్ని తీసుకురాబోతోంది. ప్రతి ఇల్లు ఇక ఇంటర్నెట్ సౌకర్యాన్ని పొందనుంది.రూ.300కే ఇంటర్‌నెట్ కనెక్షన్ అందుబాటులోకి వచ్చే అవకాశాలున్నాయి. రాష్ట్రంలోని లక్షల ఇళ్లకు దశలవారీగా ప్రభుత్వం ఈ సౌకర్యం కల్పించనుంది. ఇది వై÷ కనెక్షన్ లాంటిది. ఈ కనెక్షన్ తీసుకుంటే వర్చువల్ నెట్‌వర్క్‌తో పాటు టెలిఫోన్, పలు తెలుగు ఓటీటీలను గ్రామీణ ప్రజలు చూడటానికి వీలుపడుతుంది. మొదటి దశలో నారాయణపేట, సంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాల్లోని 2,096 పంచాయతీల్లో అమలు చేయనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం దీనిని ప్రారంభిస్తారు. తరువాత మిగిలిన గ్రామాల్లో ఏర్పాట్లు పూర్తిచేయనున్నారు. దేశంలోని అన్ని గ్రామాలకు ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించే లక్ష్యంతో భారత్ నెట్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఒక పథకాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా రాష్ట్రానికి రూ.2,500 కోట్లు కేటాయించింది. ఈ పథకం కింద గ్రామాల్లో ప్రతి ఇంటికి అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించేందుకు ఫైబైర్ నెట్ కనెక్షన్‌ను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ వ్యవస్థ ఏర్పాటు బాధ్యతను టీ ఫైబైర్ సంస్థ తీసుకుంది. ప్రతి ఇంటికి రూ.300కే ఇంటర్‌నెట్ కనెక్షన్ ఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయించారు. దీన్ని ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. ఈ కనెక్షన్ తీసుకుంటే ప్రతి ఇంట్లో ఉన్న టీవీనే కంప్యూటర్‌గా మారుతుందని అధికారులు చెబుతున్నారు. 20 ఎంబీపీఎస్ స్పీడ్‌తో కనెక్షన్ ఇస్తారు. ఈ కనెక్షన్ ద్వారా చెల్లింపులు కూడా చేయవచ్చు. గ్రామంలోని అన్ని కార్యాలయాలకు, స్కూళ్లకు కూడా కనెక్షన్ ఇవ్వనున్నారు. టీవీనే కంప్యూటర్‌గా మారుతుంది కాబట్టి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే అవకాశముంది.

ఈ కనెక్షన్ తీసుకునేవారితో హైదరాబాద్ నుంచి సీఎం నేరుగా మాట్లాడే వీలు కలుగుతుందని అధికారులు తెలిపారు. ప్రతి గ్రామంలోనూ జంక్షన్లు, ఇతర చోట్ల కూడా అత్యాధునిక సీసీ కెమెరాలను ఏర్పాటుచేసి బైర్‌నెట్‌తో అనుసంధానం చేయబోతున్నారు. ఇవి ప్రతి పోలీసుస్టేషన్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానమవుతాయి. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ అనుసంధానంతో పాటు డిజిటల్ సేవలు అందించడమే టీ÷బైర్ లక్ష్యం. టీ ఫైబైర్ నెట్‌వర్క్ ఆపరేషన్స్ సెంటర్(టీ-ఎన్‌వోసీ) నుంచి ఈ వ్యవస్థను పర్యవేక్షిస్తున్నాం. 94 మండలాలు, 2,096 గ్రామ పంచాయతీల్లో కమర్షియల్ సేవలు అందించేందుకు వీలుగా పనులు పూర్తయ్యాయి. ఈ ప్రాజెక్టు తొలిదశలో 30 వేల ప్రభుత్వ సంస్థలను అనుసంధానించేందుకు ప్రణాళికలు చేశాం. ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్(పీవోసీ)లో భాగంగా తొలిదశలో మద్దూరు, సంగుపేట్, అడవి శ్రీరామ్‌పూర్ గ్రామాల్లో టీ÷బైర్ ట్రయల్ సేవలను ఈనెల 8న సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారు. నిజానికి, ఈ స్కీంకు సంబంధించి గత సెప్టెంబర్ నుంచే రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తోంది.

# శుక్రగ్రహంపై గ్రహాంతరవాసుల జీవం..?

సూర్యమండలంలో కేంద్రమైన భానుడికి దగ్గరగా ఉన్న రెండవ గ్రహం శుక్రుడు. చంద్రుడి తరువాత శుక్రగ్రహం కూడా రాత్రివేళ ఆకాశంలో ప్రకాశవంతంగా వెలుగులు పంచగలుగుతుంది. సూర్యుడి చుట్టు ఒకసారి తిరగడానికి శుక్రగ్రహానికి 224.7 రోజులు పడుతుంది. ఆకారం, ద్రవ్యరాశి, సూర్యుడి నుండి దూరం మరియు సంఘటనలలో శుక్రగ్రహం మరియు భూగ్రహం ఒకేలా ఉన్నందున శుక్రుడిని భూమి 'సోదర గ్రహం (సిస్టర్ ప్లానెట్)' అంటారు. భూగ్రహం కోట్ల జీవులకు నెలవుగా ఉంది. శుక్రగ్రహంపై కూడా జీవుల ఉనికి ఉందనే ఆధారాలను 14 సెప్టెంబర్ 2020 రోజున అంతర్జాతీయ ఖగోళ శాస్త్రవేత్తల జట్టు వ్యక్తం చేసింది. శుక్రగ్రహం వాతావరణంలో ఆసక్తికలించే అరుదైన రసాయన అణువు "ఫాస్ఫీన్" ఉందని గుర్తించారు. సాధారణంగా జీవులు మాత్రమే ఉత్పత్తి చేయగల ఫాస్ఫీన్ ఉండడంతో శుక్రుడిపై 'గ్రహాంతరవాసులు లేదా ఏలియన్స్ లేదా ఎక్స్ట్రా టెరెస్టియల్ జీవులు' ఉండవచ్చనే దిశలో పరిశోధనలు సాగుతున్నాయి. ప్రత్యక్షంగా శుక్రుడిపై జీవి ఉనికి గుర్తించినప్పటికీ, దాని వాతావరణంలోని ఆమ్ల మేఘాల సమీపాన రసాయన ఫాస్ఫీన్ ఉండడం ఆశ్చర్యాన్ని మరియు ఆసక్తిని రేకెత్తిస్తున్నదని పరిశోధకులు అంటున్నారు. భూమిపైన ఫాస్ఫీన్‌ను బ్యాక్టీరియా లేదా అసాధారణ పరిస్థితుల మధ్య పరిశ్రమలు మాత్రమే ఉత్పత్తి చేయగలవు. జీవులు మాత్రమే ఉత్పత్తి చేయగల ఇలాంటి రసాయన అణువులను శుక్రగ్రహ వాతావరణం కలిగి ఉండటమే ప్రాణుల ' జీవ-సంతకం (బయో-సిగ్నేచర్)' వైపుకు మన దృష్టిని ఆకర్షిస్తున్నాయి. శుక్రగ్రహ జీవుల ఉనికి పట్ల లోతైన అన్వేషణ చేస్తున్న అమెరికాలోని యంఐటి మాలిక్యులార్ ఆస్ట్రోఫిజిస్ట్ 'క్లార సౌసా-సిల్వా' అభిప్రాయం ప్రకారం ఫాస్ఫీన్ ఉనికి మరే ఇతర పద్ధతిలో తయారుకాదని, ప్రాణులకు మాత్రమే దీనిని ఉత్పత్తి చేయగల సామర్థ్యం ఉంటుందనే వాదన వినిపిస్తున్నారు. శుక్రగ్రహ ఉపరిత వాతావరణంలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయని, కాని గ్రహ ఉపరితలానికి 50 కిమీ ఎత్తున ఉన్న పొరలలో సాధారణ ఉష్ణోగ్రతాపీడనాలతో పాటు సల్ఫ్యూరిక్ ఆమ్లం, కార్బన్‌డైఆక్సైడ్ మరియు స్వల్ప నీటి ఆవిరి ఉండడంతో సహ సూర్యరశ్మి తీవ్రత తక్కువగా నమోదవుతుందని తెలుపుతున్నారు.

ఈ వాతావరణ పరిస్థితులలో ప్రాణులు ఉండే సంభావ్యతలను కొట్టిపారేయలేమని నిర్ధారణకు వస్తున్నారు. ఇలాంటి పరిశోధనా ఫలితాలు అమెరికా 'నాసా' శాస్త్రవేత్తల దృష్టిని ఆకర్షించి మరింత లోతైన పరిశోధనలను చేసే అవకాశం ఉంటుందని అంటున్నారు. రాబోయే రోజుల్లో శుక్రగ్రహం పైకి వెళ్ళగలిగే రోవర్ మిషన్లు కార్యరూపం దాల్చి, అక్కడి సాంపుల్స్ తేగలిగితే ఈ విషయంలో మరింత స్పష్టత రానుందని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ఫాస్ఫీన్ వాయువు విషపూరితమైనదని, రసాయన ఆయుధాల తయారీలో వాడుతారని మనకు తెలుసు. అసాధారణ పరిస్థితులలో మాత్రమే పరిశ్రమలలో తయారు చేయగల దుర్వాసనగల ఫాస్ఫీన్ అణువులో ఫాస్పరస్ పరమాణువుతో మూడు హైడ్రోజన్ పరమాణువుల కలిసి బంధాలు ఏర్పరచుకొని పిరమిడ్ ఆకృతితో ఫాస్ఫీన్ (%ూం%3) ఏర్పడుతుంది. శుక్రుడిపై గ్రహాంతరవాసులు ఉన్నారనే రుజువులు ఖచ్చితంగా లేకపోయినా ఫాస్ఫీన్ వాయు ఉనికి ద్వారా జీవం ఉందనే వాదన బలపడుతోంది. ఈ ఆసక్తికర అంశాన్ని లోతైన పరిశోధనలతో సత్వరమే శుక్రగ్రహంపై జీవ-సంతకం నిర్ధారించబడాలని అందరం ఆశిద్దాం.

# ధర్మ సూత్రధారీ హే మురారీ



ఆడి అతడిని గెలిపించవచ్చుకదా. మరి నువ్వెందుకు అలా చూస్తుండిపోయావు? అంటూ నేరుగా కృష్ణుడినే అడిగాడు ఉద్ధవుడు. మరొకరైతే కృష్ణుడిని ఈ ప్రశ్న అడగటానికి కూడా ధైర్యం చేసేవారు కాదు. కానీ, ఇక్కడ అడిగినవాడు ఉద్ధవుడు. కృష్ణుడికి పరమ ప్రాణమిత్రుడు. రూపంలో కూడా అచ్చం కృష్ణుడిలాగా ఉండేవాడు. ఎంతటి ప్రాణమిత్రుడంటే నిద్రలో కూడా కృష్ణుడి పేరునే కలవరించేవాడు. అంతటి మిత్రుడు అడిగేసరికి శ్రీకృష్ణుడు కూడా మొహమాటం లేకుండా సమాధానం చెప్పాడు. ఉద్ధవా! విజయం ఎప్పుడూ వివేకవంతుడినే వరిస్తుంది. దుర్యోధనుడు వివేకవంతుడు. అందుకు ఆటలో నైపుణ్యం ఉన్న శకునితో తన ఆట ఆడించాడు. ధర్మరాజు మాత్రం తానే ఆట ఆడాలని అనుకున్నాడు. పైగా నేను అటువైపు రాకూడదని కోరుకున్నాడు. అందుకే అతడు పిలిచేవరకు రాకూడదని నిశ్చయించుకున్నా. పిలిస్తే మాత్రం తప్పకుండా వెళ్లేవాడిని అన్నాడు. అంటే కృష్ణా! తీవ్రమైన ఆపదల్లో కూరుకుపోయి పిలిస్తే గానీ రావా అంటూ మరోప్రశ్న వేశాడు ఉద్ధవుడు. మిత్రమా! జీవితంలో ప్రతిదీ కర్మానుసారమే జరుగుతుంది. నేను పక్కన ఉండి చూస్తుంటాను కానీ కర్మను మార్చలేను అన్నాడు కృష్ణుడు. అదేంటి కృష్ణా! నీ భక్తుల పక్కనే ఉంటూ వారు ఆపదలో ఉంటే చూస్తూ ఊరుకుంటావా? అన్యాయం కదూ అన్నాడు ఉద్ధవుడు. కృష్ణుడు నవ్వుతూ... మిత్రమా! నేను పక్కన ఉన్నాననే భావన ఉంటే అసలు తప్పే చెయ్యరు కదా భక్తులు అన్నాడు. తత్త్వం బోధపడింది ఉద్ధవుడికి. ఇంకా ఎన్నో సందేహాలు అడిగాడు. అన్నిటికీ తృప్తిగా సమాధానాలు చెప్పాడు పరమాత్మ. అవతార పరిసమాప్తి కాలంలో ఉద్ధవుడి పేరు మీద లోకం తన మీద వేసే నిందలు, వేసే ప్రశ్నలన్నింటికీ పరమాత్మ సమాధానం చెప్పాడు. ఈ సమాధానాల సమాహారమే 'ఉద్ధవగీత'గా ప్రసిద్ధిపొందింది.

'కృష్ణస్తు భగవాన్ స్వయమ్'... కృష్ణుడే పరమతత్త్వం... చరమ లక్ష్యం... ఆయన గురించి చదవడం, చెప్పడం, పాడడం, వినడం... అన్నీ అపురూపమైన అనుభవాలే. 'నీలో లేని చోద్యాలు ఈ ప్రపంచంలో ఏం ఉంటాయి?' అని అక్రూరుడన్నా... 'అటువైపు కృష్ణుడున్నాడు... ఇటువైపు ఎవరున్నారు' అని సంజయుడు హెచ్చరించినా... అవన్నీ పరమాత్మ విరాట్‌రూపాన్ని విశదీకరించే ఉదాహరణలే... క్రియ, బోధ కలగలిసిన అద్భుత తత్త్వం ఆయనది... యుగావసరాలకు అన్వయించుకోదగ్గ మహాగాథ శ్రీకృష్ణుడిది. భక్తుల కోర్కెలు తీర్చే క్రమంలో భగవంతుడు రెండు రకాల విధానాలను అనుసరిస్తాడు. సర్వం తానే స్వయంగా నిర్వహించి, తనపై మనకున్న నమ్మకాన్ని పెంచుకోవడం మొదటి పద్ధతి. మన ప్రయత్నంలో రహస్యంగా సహకరించి, మనపై మనకు నమ్మకాన్ని పెంచి విజేతలుగా తీర్చిదిద్దడం రెండో పద్ధతి. ఇందులో మొదటి దాన్ని దైవికం అని, రెండోదాన్ని పౌరుషం అని శాస్త్రం నిర్వచించింది. పరమాత్మ ప్రతి అవతారంలో ఏదో ఒకమార్గాన్నే ఎంచుకున్నాడు. కానీ కృష్ణావతారంలో మాత్రం రెండు విధాలుగానూ మనకు ఆయన దర్శనమిస్తాడు. దుష్టశిక్షణ, శిష్ట రక్షణల్లో భాగవతంలోని కృష్ణుడు ఎవరి సహాయాన్నీ కోరలేదు. స్వయంగా తానే అవతార లక్ష్యం దిశగా సాగిపోయాడు. భారతంలోని కృష్ణుడు మాత్రం రెండో పద్ధతి అనుసరించాడు. చేసిందంతా తానే అయినా ఘనతను మాత్రం పూర్తిగా పాండవుల పరం చేశాడు. వారిని విజేతలుగా నిలబెట్టాడు. భాగవత కృష్ణుడు విశేష రసజ్ఞ మనోజ్ఞ మూర్తి. భారత కృష్ణుడు అసాధారణ అలౌకిక ప్రజ్ఞానిధి. కృష్ణ కథలో ఈ రెండూ విభిన్న కోణాలు. ఈ రెండు రకాల పాత్రల స్వభావాలు విభిన్నమైనవి, అదే సయమంలో సర్వసమగ్రమైనవి.

**అదే కృష్ణమాయ!** భాగవత కృష్ణుడి బాల్యచేష్టలు ముగ్ధమోహనాలు. అదే సమయంలో లోకకల్యాణాలు. పసిబాలుడు భయంకర రాక్షస మూకలను మట్టుబెట్టినప్పుడు జనం నివ్వెరపోవడం సహజం. అవతార పురుషుడిగా అనుమానించడం సాధారణం. అలాంటి వారిని చిలిపి చేష్టల ముసుగులో ముంచేసేవాడు. ఇది లోకం దృష్టికి సమ్మోహనకరంగా, అదే సమయంలో లోచూపునకు సంక్లిష్టభరితంగా కనిపించేది. గోపబాలురకు చెలికాడిగా, గోపికలకు వెన్నెల వేలుపుగా ఆటపాటలతో అలరించిన అపూర్వ ఘట్టాలను అనుశీలించేటప్పుడు మనం కూడా వారిలా మారిపోవడాన్నే కృష్ణమాయ అంటారు. రమణీయ రసానుభూతులు పంచడంతో పాటు రాక్షస సంహారం కూడా ఆయన చేశాడు. ఒక పురాణ పురుషుడి సర్వసమగ్ర వ్యక్తిత్వానికి ఇది గొప్ప ఉదాహరణ.

**సుస్థిర పాలన కోసం...** భారత కృష్ణుడు ధీరోదాత్తుడు, రాజనీతిజ్ఞుడు, వ్యూహనిర్మాణ చతురుడు, స్ఫూర్తిప్రదాత, మహానేత. ఆయన అవతరించే సమయానికి లోకంలో పరిస్థితులు విషమంగా ఉన్నాయి. కంస, జరాసంధ, కాలయవన, నరక, శిశుపాల, దుర్యోధనాది స్వార్థ పరుల చేతుల్లో అధికారం, సంపద ఖైదీలయ్యాయి. ఇవన్నీ దుష్టుల చేతుల్లో ఉన్నప్పుడు సామాజిక పరిస్థితులు కూడా దయనీయంగా ఉంటాయి. ధర్మంలేని చోట భద్రత, నీతిలేని చోట మనశ్శాంతి ఉండవు. అలాంటి రాజుల చేతుల్లోనుంచి ప్రజలను రక్షించాలి. సువ్యవస్థను స్థాపించాలి. రాజ్యం చిన్నచిన్న ముక్కలుగా చీలిపోయి ఉంది. అరాచకం, అనైక్యత పెరిగిపోయాయి. ఆ దుస్థితిని, క్లిష్టతను పారదోలేందుకు కేంద్ర రాజ్య వ్యవస్థను ఊహించిన, నిర్దేశించిన అద్భుత రాజనీతిజ్ఞుడు శ్రీ కృష్ణుడు. ధర్మం తప్పిన రాజులందరినీ స్వయంగానో, పాండవుల చేతనో తుదముట్టించాడు. తాను రాజ్యాధికారం కోరుకోకుండా ధార్మిక చింతనాశీలురను పాలకులుగా ఎంచి, రూపొందించి సుపరిపాలనా కేంద్ర వ్యవస్థను నిర్మించాడు. ధర్మజుని నాయకునిగా తీర్చిదిద్దిన నాయక నిర్ణేత శ్రీకృష్ణుడు.

**యుద్ధం కూడా యజ్ఞమే!** భగవద్గీత ఆవిర్భావం కూడా ఈ యుగావసరమే. అడవిలో ముక్కు మూసుకుని కూర్చున్న సర్వసంగపరిత్యాగి తన శిష్యులకు ఏకాంతంగా నూరిపోసిన ధర్మోపదేశం కాదిది.. పద్దెనిమిది అక్షౌహిణల మహాసైన్యం యుద్ధరంగంలో మోహరించి, కయ్యానికి కాలుదువ్వుతున్న ఉత్కంఠ స్థితి. తాత్కాలిక నిర్వేదానికి గురై ధర్మసంకటంలో పడిన మహాయోధుణ్ణి కార్యోన్ముఖుణ్ణి చేసేందుకు ప్రవచించిన ఉపదేశం. ఈ లోకానికంతటికీ వర్తించే ధీరవచనం. గీతాచార్యుడిగా శ్రీకృష్ణుడి వ్యక్తిత్వం శిఖరసమానమైంది. ఆయుధాన్ని పట్టనని ప్రకటించిన శ్రీకృష్ణుడు, భీమార్జునులను ఆయుధాలుగా మలుచుకుని కురుక్షేత్ర మహాసంగ్రామాన్ని సాగించాడు. యుద్ధాన్ని క్రతువు అన్నాడు పరమాత్మ. క్రతువు అంటే యజ్ఞం. 'న మమ' అనుకోవడం యజ్ఞంలో ప్రధానాంశం. 'నాది కాదు' అని ఆ మాటకు అర్థం. ఏం చేసినా, ఏం పొందినా 'న మమ' అనే భావనతో ఉండడం యోగి లక్షణం. అహంకార, మమకారాలను ఆహుతి చేసే మహోన్నత పరిణిత త్యాగశీలతనే కృష్ణుడు కర్మయోగం పేరిట అర్జునుడికి బోధించాడు. అది ఎప్పటికీ, సర్వమానవాళికీ అనుసరణీయం. కృష్ణా! ఓ మాట అడుగుతాను. నిజం చెబుతావా...? మనం ఆపదలో ఉన్నప్పుడు అడగకపోయినా వచ్చి మనకు సాయం చేసేవాడే స్నేహితుడని నువ్వే చెప్పావు కదా. మరి పాండవులు అన్ని కష్టాల్లో కూరుకుపోయినప్పుడు నువ్వేం చేస్తున్నావు? నువ్వు చెబితే ధర్మరాజు జూదం ఆడేవాడు కాదు కదా? లేదా నువ్వే ధర్మరాజు పక్షాన

**ఆ అయిదు భావాలు...** శ్రీకృష్ణుడు లీలామానుష రూపుడు. మానవుడిగా, దైవంగా మార్చిమార్చి తన వైభవాన్ని ప్రదర్శించాడు. శాంత, దాస్య, వాత్సల్య, సఖ్య, మధుర భావాలను భక్తులు భగవంతుడిని చేరుకునే సులభ మార్గాలుగా భావించాలి. వాటిని స్వయంగా శ్రీకృష్ణుడి జీవితంలో కూడా మనం చూడొచ్చు.

**శాంతం:** ఎంత ఉద్రిక్త పరిస్థితుల్లోనైనా నందనందనుడు శాంతంగా వ్యవహరించాడు. శిశుపాలుడు నిండు సభలో అవమానపరిచి అనరాని మాటలు అంటున్నా ప్రతిఘటించలేదు. ఉద్రేకపడలేదు. భీష్మాదులు శిశుపాలుడిని హెచ్చరిస్తున్నా తాను మాత్రం పౌరుషానికి పోలేదు. ఇచ్చిన మాట ప్రకారం నూరు తప్పులను శాంతంగానే కాచాడు.

**దాస్యం:** పెద్దల వద్ద వినయ విధేయతలతో ఉండడమే దాస్యభావం. దేవాదిదేవుడైనా అగ్రజుల వద్ద అణకువగానే మెలిగాడు. గురువు సాందీపుని వద్ద బంటులా పనిచేశాడు. రేపల్లెలో గోవుల కాపరిగా ఆ మూగజీవాలనూ సేవించాడు. అందుకే దాస్యంలో ఆయనను మించిన దివ్యాంశుడు లేరంటారు.

వాత్సల్యం: చిన్న వాళ్లతో ప్రేమగా, ఆదరంగా ఉండడం వాత్సల్యం. ధీరగంభీరుడైన దేవకీపుత్రుడు వాత్యల్యానికి కూడా మారుపేరు. తనను ఆశ్రయించిన వారిని ఆదుకోవడంలో ఆయనను మించిన కరుణామూర్తి మరొకరు కానరారు. ద్రౌపది 'అన్నా! నీవే దిక్కు' అన్నందుకు నిండు సభలో ఆమె గౌరవాన్ని కాపాడాడు. సుయోధనుడు రాజభోగాలను సిద్ధంచేసినా, విదురుని ప్రేమపూర్వక ఆహ్వానాన్నే మన్నించాడు.

**సఖ్యం:** సన్నిహితులతో, స్నేహితులతో ప్రేమగా ఉండడం సఖ్యం. సఖ్యభావంతో సన్నిహితుల హృదయాల్లో నిలిచిపోయాడు ఈ హృ షీకేశుడు. చిన్ననాటి స్నేహితుడు కుచేలుడు నిరుపేదైనా, సతీ సమేతంగా అతని పాదాలు కడిగి ఆ జలాన్ని తన తలపై చలు ్లకు న్నాడు. ఆయన తెచ్చిన అటుకులనే మధురపదార్థాలుగా స్వీక రించాడు. ఇకఅర్జునుడికిఇష్టసఖుడిగాతుదివరకువెన్నంటి కాపాడాడు.

**మధురభావం:** తనను ఆరాధించే వాళ్లతో అంతే ఆరాధనతో ఏకమైపోవడం మధురభావం. గోపికలను మధురభావంతో ముంచెత్తి వాళ్లను అనేక లీలల్లో ఓలలాడించాడు. వారికి అలౌకికమైన ఆనందాన్ని అందిస్తూనే అంతిమంగా వారికి మోక్షాన్ని ప్రసాదించాడు. మధురభావం పరమాత్మ ఏ ఇతర అవతారంలోనూ కనిపించదు.

# చాలా 'పెద్దమ్మ'





మొక్కితే కరుణిస్తుంది. కోరితే వరమిస్తుంది. ప్రదక్షిణ చేస్తే నీడ్కె నిలుస్తుంది. జూబ్లీహిల్స్ పెద్దమ్మ... మనసున్న తల్లి! ఆలయ ఆవరణలో కాలుపెట్టగానే అమ్మ ఒడికి చేరినంత నిశ్చింత! మహిషాసురుడనే రాక్షసుడు ముల్లోకాల్నీ పీడించేవాడు. యజ్ఞయాగాదుల్ని నాశనం చేసేవాడు. రుషి పత్నుల్ని చెరబట్టేవాడు. ఇంద్రాదులను తరిమి కొట్టేవాడు. త్రిమూర్తులు కూడా ఆ ధాటికి తట్టుకోలేకపోయారు. 'పాహిమాం' అంటూ శక్తిస్వరూపిణి అయిన అమ్మవారిని ఆశ్రయించారు. మహిషుడేం సామాన్యుడు కాడు. మహా బలవంతుడు. అందులోనూ, వరగర్వంతో విర్రవీగుతున్నాడు. మహాశక్తి ముందు రాక్షసశక్తి చిన్నబోయింది. అంతిమ విజయం అమ్మవారిదే! ఆ సుదీర్ఘ పోరాటంలో అలసి సొలసిన మహాశక్తికి కాస్తంత విశ్రాంతి అవసరమనిపించింది. దుర్గమమైన అడవుల్లో...బండరాళ్ల మధ్య కొద్దిరోజులు సేదతీరింది. అదే...జూబ్లీహిల్స్‌లో ప్రస్తుతం పెద్దమ్మ దేవస్థానమున్న ప్రాంతమని స్థానిక ఐతిహ్యం. 'పెద్దమ్మ' అన్న మాట ఏ పురాణాల్లోనూ కనిపించదు. ఏ స్తోత్రాల్లోనూ వినిపించదు. ముగ్గురమ్మల మూలపుటమ్మే.. కడు పెద్దమ్మ! ఏడు ఎకరాల ఆవరణలో విస్తరించిన ఆధ్యాత్మిక క్షేత్రం...జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి గుడి! హైదరాబాద్ నాలుగు వందల సంవత్సరాల ప్రాచీన నగరం. భాగ్యనగర నిర్మాణానికి చాలా చాలా ముందే ...ఆమాటకొస్తే, వేల సంవత్సరాల క్రితమే జూబ్లీహిల్స్ ఆదిమతెగలకు ఆవాసంగా ఉండేదంటారు. వేటే జీవనంగా బతికే ఆ అమాయకులు తమ కులదేవత పెద్దమ్మ తల్లిని భక్తితో కొలిచేవారు. మంచి జరిగితే, నైవేద్యాలిచ్చి అమ్మ సమక్షంలో సంబరాలు జరుపుకునేవారు. చెడు జరిగితే, జంతు బలులతో తల్లికి శాంతులు జరిపించేవారు. కాలప్రవాహంలో ఆ తెగలు అంతరించిపోయాయి. జూబ్లీహిల్స్ అత్యంత ఖరీదైన ప్రాంతంగా మారింది. కానీ, అలనాటి అమ్మతల్లి ఆనవాళ్లు మాత్రం మిగిలాయి. రెండున్నర దశాబ్దాల క్రితం దాకా.. ఇక్కడో చిన్న ఆలయం ఉండేదట. ఎవరైనా వచ్చి వెలిగిస్తే దీపం వెలిగేది, లేదంటే లేదు. ఆ సమయంలో... రాత్రిళ్లు అమ్మ అడుగుల సవ్వడులు వినిపించేవని స్థానికులు చెబుతారు. భక్తులకు కల్లో కనిపించి ... తనకో ఆలయాన్ని నిర్మించమని ఆదేశించిందట.

**పీజేఆర్ చొరవతో...** కాంగ్రెస్ దివంగత నేత పి.జనార్దన్‌రెడ్డికి అమ్మవారంటే మహా భక్తి. తల్లి ప్రేరణతో ఆయన ఆలయ నిర్మాణానికి పూనుకున్నారు. 1993లో ప్రారంభమైన నిర్మాణం ఏడాదికల్లా పూర్తయింది. హంపీ విరూపాక్ష స్వామి చేతుల మీదుగా ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఐదు అంతస్తుల ఎత్తులో గర్భగుడి, ఏడంతస్తుల్లో రాజగోపురం, గణపతి - లక్ష్మీ - సరస్వతి ఆలయాలు ప్రాణంపోసుకున్నాయి. నిజానికి, ప్రభుత్వం అప్పట్లో ఇక్కడ ఉన్నతాధికారుల నివాస సముదాయాన్ని ఏర్పాటు చేయాలనుకుంది. పీజేఆర్ ఆ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. పట్టుబట్టి .. అమ్మవారి ఆలయాన్ని నిర్మించారు. పెద్దమ్మ దేవస్థానంలో దసరా నవరాత్రులు, శాకంబరి ఉత్సవాలు, ఆషాఢ బోనాలు ఘనంగా నిర్వహిస్తారు. ప్రతి మంగళవారం నాగదోష పూజలు చేస్తారు. మాఘశుద్ధ పంచమి నుంచి సప్తమి వరకు వార్షిక రథోత్సవం కన్నులపండువగా జరుగుతుంది. మంగళ శుక్రవారాల్లో పదిహేనువేల మందీ, పర్వదినాల్లో లక్ష మందీ అమ్మవారిని దర్శించుకుంటారు.

# చందన రూపుడు.. సింహాచలేశుడు





దేశంలోని అన్ని నారసింహ క్షేత్రాల్లో విశాఖపట్నం జిల్లాలోని సింహాచలం క్షేత్రం అతి ప్రాచీనమైనది. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రసిద్ధ విశాఖపట్నం నగరానికి 11 కి.మీల దూరంలో తూర్పు కనుమల్లోని సింహగిరిపై సముద్రమట్టానికి 800 అడుగుల(244మీ)ఎత్తున ప్రశాంత వాతావరణంలో శ్రీవరాహ లక్ష్మీ నృసింహ స్వామి ఆలయం ఉంది. ఇక్కడ స్వామి స్వయంభువుగా వెలిశారు. సింహాచలం ప్రముఖ హిందూ పుణ్యక్షేత్రంగా ఉంది. విశాఖ పరిసర ప్రాంతాలతో పాటు ఉత్తరాంధ్ర, ఒడిశా ప్రాంత భక్తులంతా సింహాద్రి అప్పన్నగా పిలుచుకునే వరాహ లక్ష్మీనరసింహస్వామి ఇక్కడ కొలువై ఉన్నాడు. నిత్యం చందనంతో కప్పబడి కనిపించే ఈ స్వామి నిజరూప దర్శన సమయాన్ని చందన యాత్ర లేదా చందనోత్సవం అని అంటారు. ఇది ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ తదియ (మే నెలలో) వస్తుంది.

**ఆలయ చరిత్ర-స్థల పురాణం :** స్వయంభూవైన సింహాచల శ్రీవరాహ లక్ష్మీనృసింహస్వామి వారికి ఇక్కడ 11వ శతాబ్దంలో ఆలయాన్ని నిర్మించినట్లు స్థలపురాణం బట్టి తెలుస్తోంది. కళింగ శైలిలో నిర్మించిన ఈ ఆలయం అద్భుతమైన శిల్ప కళ, అందమైన గోపురాలతో భక్తులకు కనువిందు చేస్తుంది. ఆలయంలో పలు చారిత్రక సందర్భాల్లో వేసిన శిలా శాసనాలు చారిత్రక పరిశోధకులను ఆకర్షిస్తాయి. సత్యకాలంలో వేదాలు అపహరించిన హిరణ్యాక్షుడిని సంహరించిన వరాహ అవతారం, ఆ తర్వాత యుగంలో హరి ద్వేషంతో.. భక్తులను హింసించిన హిరణ్యకశిపుని వధించిన నృసింహావతారాల కలయికగా.. స్వామి ఇక్కడ వరాహ నృసింహ స్వామిగా స్వయం వ్యక్తమయ్యారు. పాంచరాత్ర ఆగమ శాస్త్రం ప్రకారం ఇక్కడ రోజూ నాలుగువేదాలు, నాలాయిర దివ్య ప్రబంధాలు, పురాణాలు స్వామి వారి సన్నిధిలో పారాయణ చేస్తారు. ఇది దక్షిణ భారతదేశంలోని ముఖ్యమైన వైష్ణవ పుణ్యక్షేత్రాల్లో ఒకటి. తిరుపతి తర్వాత అత్యధిక ఆదాయం (రూ.52 కోట్లు)కలిగిన దేవాలయమిదే. ఏడాది మొత్తంలో 12 గంటలు మాత్రమే దేవుడి నిజరూప దర్శనం భక్తులకు లభిస్తుంది. శ్రీవరాహ లక్ష్మీ నృసింహస్వామి వారు ఏడాదిలో 364 రోజులు సుగంధ భరిత చందనంతో కప్పబడి ఉంటారు. భక్తులకు నిత్యం దర్శనం ఇచ్చేది.. ఈ చందన అవతారంలో వుండే స్వామి వారే. ఏటా ఒక్క వైశాఖ శుద్ధ తదియ నాడు మాత్రమే.. అర్ధరాత్రి నుంచి మరుసటి రోజు మధ్యాహ్నం వరకూ ఆ నిజరూప దర్శనం ఉంటుంది. స్వామి వారి నుంచి తొలగించిన గంధాన్ని చందన ప్రసాదంగా భక్తులకు అందజేస్తారు. అలాగే గిరి ప్రదక్షిణ కూడా ఇక్కడ ప్రత్యేకంగా జరిగే ఉత్సవం. మిగతా సమయాల్లోనూ ఎంతో రద్దీగా ఉండే సింహాచలం ఆలయం ఈ రెండు సందర్భాల్లో ఆంధ్ర, తెలంగాణ, ఒడిశా, పశ్చిమ బంగా, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల నుంచి తరలివచ్చే లక్షల మంది భక్తులతో మరింత రద్దీగా మారుతుంది. ఈ సందర్భంగా ప్రత్యేక ఆర్జిత సేవలు ఉంటాయి. ఆలయంలో కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకొని కోరికలు కోరుకుంటే అవి తీరుతాయనేది భక్తుల విశ్వాసం.

**ప్రధాన పూజలు :** 1. స్వామి వారి నిత్యకల్యాణం: టిక్కెట్టు ధర రూ.1000, రోజూ జరిగే ఈ సేవలో స్వామివారి పట్టు శేష వస్త్రం, చీర, రవికె, 80 గ్రాముల బరువు ఉండే 6 లడ్డూలు, 2 పులిహోర ప్యాకెట్లు, ఆరుగురికి ఉచిత దర్శనం, అన్నదానంలో ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తారు.

2. స్వర్ణ పుష్పార్చన: టిక్కెట్టు ధర రూ.1116, ప్రతి గురువారం ఉదయం 7 గంటల నుంచి గంటపాటు జరుగుతుంది. పాల్గొన్న వారికి కండువా, రవికె, 2 లడ్డూలు, 2 పులిహోర ప్యాకెట్లు ఉచితంగా అందజేస్తారు.

**ఇతర సేవల ధరలు** సహస్రనామార్చన: రూ.200, అష్టోత్తర శతనామార్చన: రూ.100, లక్ష్మీ అష్టోత్తర శతనామార్చన: రూ.50, గరుడ సేవ: రూ.300, కప్పస్తంభ ఆలింగనం: రూ.25, లక్ష్మీనారాయణ వ్రతం: రూ.50, గోపూజ: రూ.50 గోసంరక్షణ పథకం విరాళం: రూ.1116, పశువుకట్టు: రూ.15, అన్నప్రాశన, అక్షరాభ్యాసం: రూ.50. ద్విచక్రవాహన పూజ: రూ.100, కారు పూజ: రూ.200 కేశఖండన: రూ.10

**టిక్కెట్లు దొరికే స్థలాలు:** అన్ని పూజా టిక్కెట్లు ఆలయంలోని కప్పస్తంభం వద్ద ఇస్తారు. రూ.100 దర్శనం టిక్కెట్లను గాలిగోపురం వద్ద ప్రత్యేక కౌంటర్లో ఇస్తారు. రూ.20 టిక్కెట్లు క్యూలైన్ల మధ్యలోనే ఇస్తారు.

**ప్రసాదాల ధరలు :** లడ్డూ(80గ్రాములు): రూ.5, పులిహోర : రూ.5, చక్కెర పొంగలి: రూ.3, రవ్వ లడ్డూ : రూ.2, దర్శన వేళలు , ఉదయం 6.30 నుంచి 11.30 వరకు సర్వదర్శనం, ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12 వరకు రాజభోగం సందర్భంగా అరగంట పాటు దర్శనాలు నిలుపుదల చేస్తారు. మధ్యాహ్నం 12 నుంచి 2.30 వరకు సర్వదర్శనం. మధ్యాహ్నం 2.30 నుంచి 3 వరకు పవళింపు సేవ. దర్శనాలు ఉండవు . సాయంత్రం 3 నుంచి రాత్రి 7 వరకు సర్వదర్శనం. రాత్రి 7 నుంచి 8.30 వరకు ఆరాధన. దర్శనాలు లభించవు. రాత్రి 8.30 నుంచి 9 వరకు సర్వదర్శనం. రాత్రి 9.00 పవళింపు సేవ జరిగి తలుపులు మూసివేస్తారు. మరలా ఉదయం 6.30కి యథావిధిగా దర్శనాలు లభిస్తాయి. దర్శనం టిక్కెట్ల ధరలు,రూ.100 గాలిగోపురం నుంచి అంతరాలయంలోకి ప్రవేశం. రూ.100 అష్టోత్తరం టిక్కెట్టు. అంతరాలయంలో గోత్రనామాలతో పూజ చేస్తారు. రూ.20 సాధారణ క్యూలైన్ల నుంచి ఆలయంలోకి ప్రవేశం.

**రవాణా సౌకర్యం :** సింహాచల క్షేత్రం విశాఖపట్నం ద్వారా నౌకా, రైలు, రోడ్డు, విమాన మార్గాల్లో అనుసంధానమై ఉంది. విశాఖపట్నం విమానాశ్రయం నుంచి కేవలం 11 కి.మీ, విశాఖ ప్రధాన రైల్వే స్టేషన్ నుంచి 11 కి.మీ, విశాఖపట్నం బస్ స్టేషన్ నుంచి 12 కి.మీ దూరంలో ఉంది. సింహాచలానికి 5 కి.మీల దూరంలో గోపాలపట్నం వద్ద సింహాచలం రైల్వే స్టేషన్ కూడా ఉంది. ఆయా ప్రాంతాల నుంచి సింహాచలానికి విస్తృత రవాణా సదుపాయం ఉంది. అన్ని చోట్ల నుంచి నిత్యం పదుల సంఖ్యలో ప్రైవేట్ క్యాబ్‌లు, ఆటోలతో పాటు ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా వుంది. సింహాచలం కొండ దిగువ నుంచి ఎగువకు మాత్రం సింహాచలం దేవస్థానమే ప్రత్యేక వాహనాలను నడుపుతోంది. సొంత వాహనాలు ఉంటే నామమాత్రపు (రూ.10) టోల్ రుసుము చెల్లించి ఆ వాహనాల్లోనే చేరుకోవచ్చు. కొండ పైకి చేరుకునేందుకు దేవస్థానం వారు నాలుగు, ఆర్టీసీ వారు 20 బస్సులు నడుపుతున్నారు. ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సు అందుబాటులో ఉంటుంది. ఇక చందనోత్సవం, గిరి ప్రదక్షిణ, ముక్కోటి ఏకాదశి, బ్రహ్మోత్సవాలు వంటి ప్రత్యేక సందర్భాల్లో ఆర్టీసీ మరిన్ని ప్రత్యేక సర్వీసులు నడుపుతుంది. వృద్ధులు, వికలాంగుల కోసం ప్రత్యేకంగా స్వామివారి ఆలయ గాలిగోపురం పక్కన లిఫ్టు సౌకర్యం ఏర్పాటు చేశారు.

**వసతి వివరాలు :** కొండపై సింహాచలం దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే పలు సత్రాలు ఉన్నాయి. అలాగే ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో చందన టూరిస్టు రెస్ట్ హౌస్, తితిదే సత్రాలు ఉన్నాయి. కొండ కింద పలు ప్రైవేటు వసతి గదులు అందుబాటులో వున్నాయి.

**ఇతర దర్శనీయ స్థలాలు :** ఆండాళ్ సన్నిధి(గోదాదేవి), సింహవల్లీ తాయారు సన్నిధి, లక్ష్మి నారాయణ సన్నిధి, త్రిపురాంతక స్వామి ఆలయం, కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం, శ్రీసీతారామస్వామి ఆలయం, గంగాధర, అడివివరం గ్రామం నుంచి 3 కి.మీల దూరంలో భైరవస్వామి సన్నిధి, కొండ దిగువన వరాహ పుష్కరిణి, కొండ మెట్ల మార్గంలో ఆంజనేయ స్వామి ఆలయం, కొండపై శ్రీకృష్ణదేవరాయలు వేయించిన విజయ స్థూపం, సింహాచలానికి 8 కి.మీ దూరంలో శ్రీమాధవ స్వామి, వేణుగోపాల స్వామి, మల్లికార్జున స్వామి ఆలయాలు ఇక్కడికొచ్చే పర్యాటకులు, భక్తులను విశేషంగా ఆకట్టుకుంటాయి.

**పరిసరాల్లోని దర్శనీయ స్థలాలు :** ఇక ప్రముఖ పర్యాటక ప్రాంతంగా పేరున్న విశాఖపట్నం, భీమిలి బీచ్, తొట్లకొండ బౌద్ధారామం, తదితరాలు ఉన్నాయి. ఇవి కాక, ఆంధ్రా వూటీగా పేరున్న ప్రముఖ పర్యాటక ప్రాంతాలు, బొర్రా గుహలు, అరకులోయ (సుమారు 100 కి.మీ) వెళ్లడమూ సౌలభ్యంగా ఉండటం సింహాచలం వచ్చే పర్యాటకులకు కలిసొచ్చే అంశాలుగా చెప్పుకోవచ్చు.

# పనస పండ్లను కచ్చితంగా ఆహారంలో భాగం చేసుకోవాల్సిందే.. ఎందుకంటే..?

పనస పండ్లను చాలా మంది చూసే ఉంటారు. రహదారులపై బండ్ల మీద ఈ పండ్లను ఎక్కువగా విక్రయిస్తుంటారు. ఈ పండ్లు మరీ తియ్యని వాసనను కలిగి ఉంటాయి. కనుక వీటి వాసన చాలా మందికి నచ్చదు. అయితే పనస పండ్లు మనకు ఎంతో మేలు చేస్తాయి. పనస పండ్లను తినడం వల్ల మన శరీరానికి ఎన్నో ముఖ్యమైన పోషకాలు లభిస్తాయి. పనస పండ్లతో చాలా మంది అనేక రకాల వంటలను కూడా చేస్తుంటారు. ముఖ్యంగా పనస పొట్టు, గింజలు, తొనలను ఉపయోగించి భిన్న రకాల వంటలను చేస్తుంటారు. పనస తొనలు తియ్యని రుచిని కలిగి ఉంటాయి. కనుక చాలా మంది ఈ తొనలను ఎంతో ఇష్టంగా తింటుంటారు. పనస తొనల్లో ఫైబర్, విటమిన్లు ఎ, సి, పలు రకాల బి విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. అలాగే వీటిలో పొటాషియం, ఐరన్, మాంగనీస్, మెగ్నిషియం, జింక్, ఫాస్ఫరస్ కూడా ఉంటాయి. వీటి వల్ల మన శరీరానికి పోషణ లభిస్తుంది. మనం ఆరోగ్యంగా ఉంటాం. పనస తొనలను తినడం వల్ల ఎన్నో లాభాలను పొందవచ్చు.

అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారికి పనస తొనలు ఎంతో మేలు చేస్తాయి. బరువు తగ్గాలనకునే వారు ఈ తొనలను ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిల్లో డైటరీ ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. ఈ తొనలను తినడం వల్ల వీటిల్లో ఉండే ఫైబర్ ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయకుండా చేస్తుంది. దీంతో అనవసరంగా ఆహారం ఎక్కువగా తినకుండా ఉంటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. పనస పండ్లలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. విటమిన్ సి తెల్ల రక్త కణాల ఉత్పత్తికి సహాయ పడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీని వల్ల తీవ్రమైన వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చు.

పనస పండ్లలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. ఇది వాసోడైలేటర్‌గా పనిచేస్తుంది. అంటు రక్తనాళాలను ప్రశాంత పరుస్తుంది. దీంతో బీపీ కంట్రోల్ అవుతుంది. హృదయ సంబంధిత వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూస్తుంది. పనస పండ్లలో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకలను, దంతాలను దృఢంగా మారుస్తుంది. ఈ పండ్లలో విటమిన్ సి, పొటాషియం అధికంగా ఉంటాయి. ఇవి శరీరం క్యాల్షియంను శోషించుకునేలా చేస్తాయి. దీంతో ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. దృఢంగా మారుతాయి. పనస పండ్లలో విటమిన్ ఎ సమృద్ధిగా ఉంటుంది. ఇది కళ్లలో శుక్లాలు రాకుండా చూస్తుంది. దీంతో వృద్ధాప్యంలోనూ



కంటి చూపు మెరుగ్గా ఉంటుంది. అలాగే ఈ పండ్లను తినడం వల్ల ముఖంపై ముడతలు తగ్గుతాయి. దీంతో యవ్వనంగా కనిపిస్తారు. ఆరోగ్యంగా ఉంటారు. వృద్ధాప్య ఛాయలు అసలు కనిపించవు.


పనస పండ్లను తినడం వల్ల శరీరంలో మెగ్నిషియం స్థాయిలు పెరుగుతాయి. దీంతో శరీరంలో న్యూరోట్రాన్స్‌మిటర్ల స్థాయిలు పెరుగుతాయి. ఇవి నిద్రను కలగజేస్తాయి. కనుక నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నవారు తరచూ పనస పండ్లను తింటుంటే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. ఇక పనస పండ్లు తియ్యగా ఉన్నప్పటికీ డయాబెటిస్ ఉన్నవారు వీటిని నిర్భయంగా తినవచ్చు. వీటిని గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువ. పైగా పనస పండ్లను తినడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు కూడా ఈ పండ్లను తినవచ్చు. ఇలా పనస పండ్లను తినడం వల్ల ఎన్నో రకాల ఆరోగ్యకరమైన ప్రయోజనాలను పొందవచ్చు. కనుక వీటిని తినడం మరిచిపోకండి.

# పోర్టబుల్ గ్రిల్.. చికెన్, మటన్



ఒక ప్రత్యేకమైన సందర్భాన్ని మరింత ప్రత్యేకంగా నిలిపేవి నోరూరించే పసందైన రుచులే. స్నేహితులతో లేదా కుటుంబ సభ్యులతో లాంగ్ డ్రైవ్‌కి వెళ్లినప్పుడు.. అలాంటి రుచులను అందిస్తూ ఆ సందర్భాన్ని అమృత జ్ఞాపకంగా మిగిల్చేదే.. ఈ లగేజ్ స్టయిల్ పోర్టబుల్ గ్రిల్. దీన్ని మన లగేజ్‌తో పాటు వెంట తీసుకెళ్తే చాలు, రుచుల పంట పండినట్లే. ఇందులో ఎలాంటి వంటైనా నిమిషాల్లో రెడీ అవుతుంది. చికెన్, మటన్ వంటి వాటినీ రకరకాలుగా గ్రిల్ చేసుకోవచ్చు. నచ్చిన విధంగా టోస్ట్ చేసుకోవచ్చు. చిత్రంలో కనిపిస్తున్న ఈ మెషిన్‌ని ఓపెన్ చేసుకోవడం, క్లీన్ చేసుకోవడం చాలా సులభం. ఇది చూడటానికి సూట్‌కేస్‌లా ఉంటుంది. మేకర్ ముందు భాగంలో రెండు రెగ్యులేటర్స్ ఉంటాయి. ఇది గ్యాస్ సాయంతో పనిచేస్తుంది. చిన్న గ్యాస్ సిలెండర్‌ని కూడా సెట్ చేసుకోవచ్చు. గ్రిల్ ప్లేట్స్ మార్చుకోవచ్చు. ఈ మేకర్ లోపల రెండు స్టెయిన్ లెస్ స్టీల్‌తో రూపొందిన గ్యాస్ స్టవ్‌లు అమర్చి ఉంటాయి. దీని మూత ఒకవైపు మేకర్‌కి అటాచ్ అయ్యుంటుంది. దాంతో సూట్‌కేస్‌ను తెరిచినట్లుగా ఓపెన్ చేసుకోవచ్చు. తేలికగా అటూ ఇటూ కదపడానికి ఒకవైపు రెండు చక్రాలు ఉంటాయి. మరోవైపు డివైజ్ మొత్తాన్ని పట్టుకునే హ్యాండిల్ ఉంటుంది. అదే మెషిన్ నిలబడటానికి స్టాండ్‌గా కూడా ఉపయోగపడుతుంది. ఇరువైపులా కూరగాయలు కట్ చేసుకోవడానికి, ఉప్పు, కారం డబ్బాలు పెట్టుకోవడానికి స్పెషల్ ప్లేట్స్ అమర్చి ఉంటాయి.

# చలికాలంలో మీ ఇమ్యూనిటీ పవర్‌ను ఇలా పెంచుకోండి ఇంట్లోనే చ్యవన్ ప్రాశ్‌ను ఇలా తయారు చేయండి..!



చిన్నతనంలో చాలా మంది చ్యవన్‌ప్రాశ్ లేహ్యాన్ని తినే ఉంటారు. ఈ రోజుల్లో చాలా మంది దీన్ని తినడం లేదు కానీ ఇమ్యూనిటీని పెంచడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుంది. మార్కెట్‌లో మనకు పలు రకాల కంపెనీలకు చెందిన చ్యవన్ ప్రాశ్‌లు అందుబాటులో ఉన్నాయి. అయితే మార్కెట్‌లో ఉన్న చ్యవన్ ప్రాశ్‌లు వద్దనుకుంటే మీరు ఇంట్లోనే సులభంగా దీన్ని తయారు చేసుకోవచ్చు. ఇందులో అనేక రకాల ఆయుర్వేద మూలికలు కలుస్తాయి. దీన్ని రోజూ తింటే శరీర రోగ నిరోధక శక్తి పెరగడంతోపాటు అనేక లాభాలు కలుగుతాయి. ఇక చ్యవన్ ప్రాశ్ లేహ్యాన్ని ఎలా తయారు చేయాలి, దీని తయారీకి కావల్సిన పదార్థాలు ఏమిటి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. అనేక రకల ఆయుర్వేద మూలికలను వేసి తయారు చేసే చ్యవన్ ప్రాశ్ అనేక బ్యాక్టీరియా, వైరల్ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తుంది. చ్యవన్ అంటే ఒక ముని పేరు. ప్రాశ్ అంటే ప్రత్యేకమైన ఆహారం అని అర్థం. చ్యవన్ అనే ముని దీన్ని తయారు చేసినందున దీనికి చ్యవన్ ప్రాశ్ అనే పేరు వచ్చింది. చ్యవన్ ప్రాశ్‌ను చలికాలంలో కచ్చితంగా తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో అనేక ఆరోగ్య సమస్యల నుంచి బయట పడవచ్చు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు చ్యవన్ ప్రాశ్‌ను ఎవరైనా సరే తినవచ్చు. చ్యవన్ ప్రాశ్ ప్రధాన ఉద్దేశం రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేయడమే. దీంతో శరీర సహజసిద్ధమైన శక్తి ఉత్తేజితం అవుతుంది. శరీరం ఎర్ర రక్త, తెల్ల రక్త కణాలను మరింత సమర్థవంతంగా ఉత్పత్తి చేసుకుంటుంది. అలాగే చ్యవన్ ప్రాశ్‌ను తినడం వల్ల గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే శ్లేష్మం పోతుంది. దీంతో శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. కనుక చలికాలంలో చ్యవన్ ప్రాశ్‌ను తప్పనిసరిగా తినాల్సి ఉంటుంది. చ్యవన్ ప్రాశ్ లేహ్యం తయారీకి గాను కంపెనీలు పొటాషియం సార్బేట్‌ను ఉపయోగిస్తాయి.

ఇది ఒక ప్రిజర్వేటివ్. కానీ మనం ఇంట్లో తయారు చేసే చ్యవన్‌ప్రాశ్‌కు ఇది అవసరం లేదు. మనకు కావల్సినప్పుడు చ్యవన్ ప్రాశ్‌ను తయారు చేసుకుని వాడవచ్చు. చ్యవన్ ప్రాశ్ తయారీకి గాను తురమిన బెల్లం వాడాల్సి ఉంటుంది. అలాగే తేనె, ఇతర ఆయుర్వేద మూలికలు కూడా ఇందుకు అవసరం అవుతాయి. చ్యవన్ ప్రాశ్‌ను తయారు చేసేందుకు ఉసిరికాయలు 750 గ్రాములు, చక్కెర 750 గ్రాములు, తేనె 85 గ్రాములు, వెన్న పావు కిలో, నువ్వుల నూనె 75 ఎంఎల్, యాలకులు 25 గ్రాములు, త్రిఫల చూర్ణం 12 గ్రాములు, గుడుచి సత్వ 12 గ్రాములు, వంశలోచన్ 12 గ్రాములు, చందనం 10 గ్రాములు, పిప్పళ్లు 10 గ్రాములు, అల్లం (పొడి) 10 గ్రాములు, దశమూలం 5 గ్రాములు, బిర్యానీ ఆకులు 5 గ్రాములు, జాజికాయ 5 గ్రాములు, లవంగాలు 5 గ్రాములు, చైనీస్ దాల్చిన చెక్క 5 గ్రాములు, మిరియాలు 5 గ్రాములు, ప్రవాల భస్మం 2.5 గ్రాములు, మృగశృగ భస్మం 2.5 గ్రాములు, నాగకేసరం 2.5 గ్రాములు కావల్సి ఉంటుంది. అన్ని పదార్థాలకు చెందిన పొడులను కలిపి ఒక గాజు పాత్రలో వేసి పక్కన పెట్టాలి. ఉసిరికాయలను బాగా కడిగి పొడిగా అయ్యే వరకు ఉంచాలి. ఉసిరికాయల్లోంచి గింజలను తీసేయాలి. ఉసిరికాయలను కుక్కర్‌లో వేసి 2 విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. తరువాత వాటిని పేస్ట్‌లా చేసి పక్కన పెట్టాలి. అనంతరం నాన్‌స్టిక్ పాన్ తీసుకుని అందులో వెన్న, నూనె, చక్కెర వేయాలి. అందులో ముందు సిద్ధం చేసుకున్న ఉసిరికాయ పేస్ట్‌ను వేసి బాగా కలపాలి. తరువాత స్టవ్‌ను చిన్న మంటపై పెట్టి ఉడికించాలి. దీంతో అందులో ఉన్న తేమ అంతా బయటకు పోతుంది. తరువాత ముందుగా సిద్ధం చేసి పెట్టుకున్న పొడులను వేసి బాగా కలపాలి. తరువాత స్టవ్ ఆఫ్ చేసి మిశ్రమం బాగా చల్లగా అయ్యే వరకు ఉంచాలి. అనంతరం ఆర్గానిక్ తేనె వేసి బాగా కలపాలి. తరువాత ఈ మిశ్రమాన్ని పొడిగా ఉండే గ్లాస్ బాటిల్‌లోకి తీసుకోవాలి. దీంతో చ్యవన్ ప్రాశ్ రెడీ అయినట్లే. దీన్ని మీరు కావల్సినప్పుడు తినవచ్చు. పెద్దలు దీన్ని రోజుకు ఒక టీస్పూన్ తినవచ్చు. పిల్లలకు అర టీస్పూన్ నుంచి పావు టీస్పూన్ సరిపోతుంది. ఎక్కువగా తింటే వేడి చేస్తుంది. ఇక చ్యవన్ ప్రాశ్‌ను తినడం వల్ల శరీరంలో వేడి పుడుతుంది కనుక దీన్ని కేవలం చలికాలంలోనే తినాలి. ఎండాకాలంలో తినకూడదు. ఇలా ఇంట్లోనే మీరు చ్యవన్ ప్రాశ్‌ను తయారు చేసి వాడవచ్చు.

# అయ్యప్ప స్వాములకు ముస్లిం సోదరుడి అన్నదానం

**- మెట్ పల్లిలో మత సామరస్యాన్ని చాటుకున్న ఖుతుబొద్దీన్ పాషా**



**మెట్ పల్లి :** మతాలకు అతీతంగా అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశాడు ఓ ముస్లిం సోదరుడు. జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం చేసి అందరికి ఆదర్శంగా నిలించాడు మెట్ పల్లి మర్కజి ఇంతేజామీ కమిటీ మిల్లతే ఇస్లామియ అధ్యక్షుడు ఖుతుబొద్దీన్ పాషా, మెట్ పల్లి పట్టణంలోని టీపీసీసీ డెలికేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ తో పాటు పలువురు అయ్యప్ప స్వాములకు, భక్తులకు కులమతాలకు అతీతంగా అన్నదానం చేసి మతసామరస్యాన్ని చాటుకున్నారు. ఖుతుబొద్దీన్ పాషా దగ్గరుండి స్వాములకు భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో రోజులుగా అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయాలనుకుంటున్నానని, ఆ కోరిక నేడు నెరవేరిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. మతాలను పక్కన పెట్టి మెట్ పల్లి మర్కజి ఇంతేజామీ కమిటీ మిల్లతే ఇస్లామియ అధ్యక్షుడు ఖుతుబొద్దీన్ పాషా అన్నదానం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు అయ్యప్ప స్వాములు. మతసమరస్యానికి ప్రతీకగా శబరిమలై వెళ్లే ప్రతి ఒక్క అయ్యప్ప భక్తుడు.. ఏరిమెలిలో ఉన్న వావరు స్వామిని దర్శించుకున్న తరువాతే అయ్యప్ప స్వామిని దర్శించుకుంటారని ఖుతుబొద్దీన్ పాషా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, బైండ్ల శ్రీకాంత్, కల్లెడ గంగాధర్, సాగర్, అమ్ముల పవన్, భరత్, మహబూబ్, అన్వర్, శీను పాల్గొన్నారు.

# పరిపూర్ణనమైన ఓటర్ జాబితా తయారు చేయాలి


**- అయేషా మస్రత్ ఖాన్**



**జయశంకర్ భూపాలపల్లి :** ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకు చాలా ప్రాధాన్యత సంతరించుకుందని,ఎలాంటి పొరపాటు కు ఆస్కారం లేకుండా పరిపూర్ణమైన ఓటరు జాబితా తయారు చేయాలని ఓటరు జాబితా పరిశీలకురాలు అయేషా మస్రత్ ఖాన్ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో ఓటరు జాబితా రూపకల్పన, ఫారం 6, 7 మరియు 8 పరిష్కారం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మతో కలిసి రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, పర్యవేక్షకులు, బూత్ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో 8 మండలాలలో 317 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, వాటి పరిధిలో 1,36,778 మంది పురుషులు, 1,40,649 మందిమహిళలు, 8 మంది థర్డ్ జెండర్స్ మొత్తం 2,77,435 మంది ఓటర్లున్నట్లు తెలిపారు. వీరిలో 18-19 సంవత్సరాల వయస్సు కలిగిన 4,317 మంది నూతన ఓటర్లుగా నమోదయారని తెలిపారు. ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా 1.1.2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలన్నారు. నూతన ఓటరు నమోదు, మార్పులు చేర్పులు, మరణించిన వ్యక్తుల పేర్లు తొలగింపు పక్రియలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా మరణించిన వ్యక్తుల తొలగింపులో మరణ ధ్రువీకరణ పత్రం చాలా ముఖ్యమని నోటీస్ జారి చేయాలని సూచించారు. నూతన ఓటర్లు నమోదు పట్ల ఆమె అభినందించారు. ప్రతి ఫైల్ జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ గత నెల 9, 10 మరియు 23, 24 తేదీల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి ఓటరు జాభితా అందుబాటులో ఉంచడంతో పాటు నూతన ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు దరఖాస్తులు స్వీకరించామని, వచ్చిన అభ్యన్తరాల దరఖాస్తులు ఈ నెల 24వ తేదీ వరకు పరిష్కరిస్తామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఫారం 6, 7 మరియు 8 కలిపి మొత్తం 849 దరఖాస్తులు ఉన్నాయని వీటన్నిటిని ఈనెల 24వ తేదీ వరకు పరిష్కరిస్తామని ఆయన తెలిపారు .అనంతరం బూతుస్తాయి అధికారుల రిజిస్టర్లు, బూతు స్థాయి అధికారుల మొబైల్ యాప్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ మంగీలాల్, ఎన్నికల సెక్షన్ డిటీలు అబ్బాస్, ఇమామ్, అన్ని మండలాల తహసిల్దారులు, పర్యవేక్షకులు, బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నోరూరించే కొండ మామిడి.. దీని ప్రత్యేకత ఏమిటంటే?

రాజవొమ్మంగి(అల్లూరి సీతారామరాజు జిల్లా): తూర్పు కనుమ అడవుల్లో ఈ కాలంలో ప్రకృతి సిద్ధంగా విరివిగా కనిపించే కొండమామిడి కాయలు అంటే ఇష్టపడని వారుండరు. ఇవి పక్వానికి వచ్చి పండుగా మారేందుకు మరో 20 రోజులు పడుతుంది. రైతులు సాగు చేసే సాధారణ రకాలకు సంబంధించి దిగుబడి గణనీయంగా పడిపోయింది. కలెక్టర్, బంగినపల్లి, రసాల రకాలకు చెంది కాపు ఏటా కన్నా ఈ ఏడాది బాగా తగ్గింది. అక్కడక్కడ కలెక్టర్ రకం కాయలు మాత్రమే కనిపిస్తున్నాయి. అయితే అటవీప్రాంతంలో మాత్రం అడవి మామిడి చెట్లు మాత్రం విరగ్గాశాయి. పక్వానికి రాగానే వాటికవే చెట్ల పైనుంచి నేలరాలతాయి. మంచి సువాసనతో నోరూరించే ఈ పండ్లను తినేందుకు పిల్లలు పెద్దలు ఎంతో ఆసక్తి చూపుతారు. పండ్లు కాయలు ఆకుపచ్చ రంగులోనే ఉండటం వీటి ప్రత్యేకత. ప్రకృతి సిద్ధంగా లభించే ఈ మామిడి పండ్లకు స్థానికంగా మంచి గిరాకీ. ఏమాత్రం పచ్చిగా ఉన్నా నోట్లో పెట్టలేనంత పుల్లగా వుంటాయి. పీచు ఎక్కువ. గుజ్జు పసుపు రంగులో ఉంటుంది. వేసవిలో పిల్లలు ఈ చెట్ల కిందనే ఎక్కువ సమయం గడుపుతారు. మండలంలోని కిమ్మిలిగెడ్డ, అమ్మిరేఖల, కొత్తవీధి, లోదొడ్డి తదితర లోతట్టు ప్రాంతాల్లో కొండమామిడి చెట్లకు కొదవలేదు. కిమ్మిలిగెడ్డ సమీపాన రక్షిత అడవుల్లో ఇవి గుబురు గుబురుగా, ఎత్తుగా పెరిగి కనిపిస్తాయి. కొండమామిడి కాయలు ఆవకాయకు బాగుంటాయని చెబుతుంటారు. ఈ కాయలకు టెంక పెద్దది, గుజ్జు పీచు కట్టి ఉన్నందున ముక్కలు బాగా వస్తాయని, పులుపు ఎక్కువ కనుక ఆవకాయ పచ్చడికి శ్రేష్టమని గృహిణులు చెబుతారు. సాధారణ మామిడి రకాలు అందుబాటులో లేని కారణంగా ఈ ఏడాది ఇక కొండమామిడి కాయలపైనే ఆధారపడాల్సి ఉంటుందని వారు పేర్కొన్నారు.



# 30 ఏళ్లలో 4 లక్షల రైతు ఆత్మహత్యలు

సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ ఇటీవల సమర్పించిన మధ్యంతర నివేదిక దేశం లో నెలకొన్న వ్యవసాయ సంక్షోభాన్ని కళ్ళకు కట్టినట్టు చూపింది. సమస్యల వలయంలో చిక్కుకు న్న అన్నదాతలు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్యల బాట పడుతున్న తీరును ఈ నివేదిక సోదా హరణంగా వివరించింది. అన్నదాతలే గోసతీస్తుంటే వారి మీద ఆధారపడ్డ వ్యవసాయ కార్మికుల కుటుంబాల పరిస్థితి ఎలా బావుంటుందని ప్రశ్నించింది. దేశ వ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కార్మి కుల బలవన్మరణాలు పెరిగిపోతుండటానికి ఇదొక ముఖ్య కారణమని ఆ నివేదిక కుండ బద్దలు కొట్టింది. ఈ పరిస్థితిని తక్షణమే మార్చాలని పేర్కొనడంతో పాటు, దానికి అవసరమైన కనీస చర్యలనూ సూచించింది. కనీస మద్దతు ధరకు చట్టబద్దత కల్పించడంతో పాటు, దేశ వ్యాప్తంగా తక్షణమే రైతులకు రుణమాఫీ అమలు చేయడం ఈ కమిటీ చేసిన సూచనల్లో అత్యంత కీలకమైనవి. వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను మెరుగుపరచడం, సేంద్రీయ వ్యవసాయాన్ని, పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించడంతో పాటు వ్యవసాయ కార్మికుల పరిస్థితిని మెరుగుపరిచేందుకు ఉపాధిహామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని చెప్పింది. ఇంత కీలకమైన ఈ సిఫార్సులకు మీడియాలో పెద్దగా ప్రాధాన్యత లభించకపోవడం ఆశ్చర్యకరమైన విషయం. గత నెల రెండవ తేదీన





పంజాబ్-హర్యానా హైకోర్టుకు చెందిన రిటైర్డ్ న్యాయమూర్తి నవాబ్‌సింగ్ అధ్యక్షతన ఈ ఉన్నత స్థాయి కమిటీని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసింది. వ్యవసాయ రంగాన్ని అధ్యయనం చేసి సాధ్యమైనంత త్వరగా నివేదికను సమర్పించాలని ఈ కమిటీని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. సుప్రీం ఆదేశాల మేరకు పక్షం రోజుల్లోనే ప్రాథమిక పరిశీలనను పూర్తిచేసిన ఈ కమిటీ నవంబర్ 21వ తేదీన మధ్యంతర నివేదికను సమర్పించింది. వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలకు చెందిన మూడు దశాబ్దాల దేశ వ్యాప్త నివేదికలు, గణాంకాలను ఈ కమిటీ పరిశీలించింది. పంజాబ్-హర్యానా రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి రూపొందించిన ఈ నివేదికలో అనేక షాకింగ్ విషయాలను పేర్కొంది. ముప్పయి సంవత్సరాలలో దేశ వ్యాప్తంగా నాలుగు లక్షల మంది రైతులు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్య చేసుకున్నట్లు ఈ కమిటీ తేల్చింది. నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో డేటా ఆధారంగా ఈ నిర్ధారణకు కమిటీ వచ్చింది. ఇవి అధికారిక లెక్కలే కావడంతో వాస్తవంలో ఈ బలవన్మరణాలు మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. వ్యవసాయం మీదనే ఆధారపడిన రైతులు రోజుకు 27 రూపాయలు మాత్రమే సంపాదిస్తున్నట్లు కమిటీ తేల్చింది. జాతీయ సర్వేతో పాటు నాబార్డు నివేదికలు, గ్రామీణ భారతంలోని వ్యవసాయ కమతాలు, పశుసంపదకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ రికార్డులను పరిశీలించి రైతుల ఆదాయంపై ఈ నిర్ధారణకు వచ్చిన కమిటీ 'ఇంత తక్కువ ఆదాయంతో జీవనాన్ని కొనసాగించడం అసాధ్యం. ఇదే వారిని ఆత్మహత్యల వైపు నడిపిస్తోంది' అని పేర్కొంది. దేశ వ్యాప్తంగా ఉన్న మొత్తం కార్మికుల్లో 46 శాతం మంది ఇప్పటికీ వ్యవసాయం మీదనే ఆధారపడి ఉన్నారని, ఆదాయంలో వారి వాటా కేవలం 15 శాతమేనని తెలిపింది. వ్యవసాయ కార్మిక కుటుంబాల్లో నిరుద్యోగులుగా ఉన్న వారు, జీతం లేకుండానే కుటుంబం తరపున రెక్కలు ముక్కలు చేసుకుంటున్న వారి సంఖ్య కూడా గణనీయంగానే ఉందని కమిటీ పేర్కొనడం గమనార్హం. ఇది ఏదో రూపంలో కొనసాగుతున్న వెట్టిచాకిరీకి నిదర్శనం.మ సమస్యల పరిష్కారం కోసం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతాంగం దేశ వ్యాప్త ఆందోళనకు తిరిగి సిద్ధమౌతున్న నేపథ్యంలో ఈ నివేదిక వెలువడటం ప్రాధాన్యత నంతరించుకుంది. కొన్ని సంవత్సరాలుగా రైతాంగం ఏదైతే చెబుతుందో దాదాపుగా అవే అంశాలు అంతే తీవ్రతతో ఈ నివేదికలోనూ కనిపించడం క్షేత్రస్థాయిలో నెలకొన్న దుస్థితికి దర్పణం పడుతోంది. కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణం రైతుల సమస్యలను పరిష్కరించడంపై దృష్టి సారించాలి. సుప్రీంకోర్టు ఉన్నత స్థాయి కమిటీ సిఫార్సు చేసిన, రైతాంగం ఎప్పటి నుండో డిమాండ్ చేస్తున్న కనీస మద్దతు ధరకు చట్టబద్దత, రుణ మాఫీ వంటి చర్యలకు తక్షణం శ్రీకారం చుట్టాలి.

## రుణమాఫీలో కేంద్రం బాధ్యతలను
# విస్మరించడం తగదు

**- రైతు బిడ్డ గా తెలంగాణా తల్లి విగ్రహం..**
**- రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం**
**- కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి వ్యాఖ్య**



**జగిత్యాల :** తులకు రుణమాఫీ చేసే విషయంలో ఒక రాష్ట్రానికే బాధ్యత ఉంటుందా..?కేంద్రానికి బాధ్యతలేదా అని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.యూపీఏ హయంలో రుణ మాఫీ విషయంలో కేంద్రమే బాధ్యత తీసుకుందని కానీ బీజేపీ ప్రభుత్వం కేంద్రం తన భాత్యతల నుంచి తప్పుకుంటుందని ఆయన విమర్శించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణా తల్లి విగ్రహం రాచరిక వ్యవస్థకు అద్దం పట్టేలా రూపొందించారని దాని స్థానంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బిడ్డను పోలి ఉండేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించామని చెప్పారు.ఆదివారం జీవన్ రెడ్డి జగిత్యాల లోని ఇందిరభవన్ లో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన విజయవంతంగా సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.దేశంలో ఎక్కడ లేని విధంగా 200ల యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం, 500 లకే సిలిండర్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ పథకాల అమలుకు కోసం పది వేల కోట్లు రాష్ట్రం ప్రభుత్వం రాయితీ వెచ్చించిందని జీవన్ రెడ్డి వివరించారు.తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు విషయంలో భారాస మిర్యలు తగవన్నారు.తెలంగాణ తల్లి అనేది సామాన్యుల తల్లి అన్ని వర్గాలకు అనుకూలంగా ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని నియోజకవర్గాల్లో రెసిడెన్షియల్ స్కూళ్లల్లో సొంత భవనాలు కట్టించే కార్యక్రమం చేపట్టిందన్నారు.రైతులు పండించినసన్న రకం వరికి మద్దతు ధరతో పాటు 500ల బోనస్ ఇస్తున్న రాష్ట్రం ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో ను ఇవ్వడం లేదన్నారు.మహిళా సంక్షేమం కోసం తెలంగాణా రాష్ట్రంలో ఎన్నో అమలు చేస్తున్నామని దేశంలో మీరెక్కడైన అమలు చేస్తున్నారా అని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డ చెప్పాలని జీవన్ రెడ్డి ప్రశ్నించారు.క్రిషి విజ్ఞాన కేంద్రాలను కేంద్ర ప్రభుత్వం పూర్తి నిర్వహణ చేస్తుందని చెబుతూ ఈ విజ్ఞాన కేంద్రాన్ని జగిత్యాలకు వచ్చే విధంగా కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కోరారు.ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త మోహన్,జగిత్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య,జిల్లా యూత్ కాంగ్రెసు అధ్యక్షులు బీరం రాజేష్, బండ శంకర్, కౌన్సిలర్లు దుర్గయ్య, నక్క జీవన్,జగిత్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షుడులు జున్ను రాజేందర్,గుండా మధు, జగిత్యాల పట్టణ యూత్ కాంగ్రెసు అధ్యక్షులు తాటిపర్తి పరిక్షిత్ రెడ్డి, నాయకులు గాజుల రాజేందర్, ధర రమేష్ బాబు, ఎన్నం మదూకర్ రెడ్డి, నల్ల స్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కడప ఉక్కు పరిశ్రమతో
# పాలకుల చెలగాటం

కడప ఉక్కు పరిశ్రమ పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చాలా కాలంగా చెలగాటమాడుతున్నాయి. పరిశ్రమ వస్తే ఉద్యోగాలు వస్తాయని, బతుకులు బాగు పడతాయని ఎదురు చూస్తున్నసీమ బిడ్డలఆశలు అడియాసలు అవుతున్నాయి. కడప స్టీల్‌ప్లాంట్ కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో లేదని గత మంగళవారం లోక్‌సభలో కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామి ప్రకటించారు. ఇప్పటికే విశాఖ ఉక్కు ఉంటుందా, ఊడుతుందా అని ఆందోళనలో ఉన్న రాష్ట్ర ప్రజలకు కేంద్రం చేసిన మరో ద్రోహం ఇది. 20 వేల కోట్ల పెట్టుబడి అంచనాతో 20 లక్షల టన్నుల సామర్థ్యంతో, ప్రత్యక్షంగా 25 వేలు, పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని రాయల సీమ యువతను ఇన్నాళ్ళుగా ఊరించిన పాలకుల నిజ స్వరూపం పార్లమెంట్ సాక్షిగా బయట పడింది. గత పది సంవత్సరాలకు పైగా రాష్ట్ర విభజన హామీలు అమలు చేయకుండా, వెనుకబడిన ప్రాంతాలకు నిధులు ఇవ్వకుండా మోసపూరితంగా వ్యవహరించారు. ప్రస్తుతం కేంద్రంలో తాము అధికారంలో వుండడానికి ఆంధ్ర ప్రజలు తెలుగుదేశం, జనసేన పార్టీలు ఇచ్చిన బలమే ఆధారమనే స్పృహలో కూడా కేంద్ర పాలకులు లేరు. ఇందుకు ప్రధాన కారణం మన రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీల వెన్నెముక లేని రాజకీయ వైఖరులే. వ్యక్తిగత, స్వార్థ రాజకీయాల కోసం రాష్ట్ర పాలక, ప్రతిపక్షాల నేతలు కేంద్రం ముందు సాష్టాంగ ప్రణామాలు చేస్తున్నంత కాలం ఆంధ్రకు బిజెపి చేస్తున్న ద్రోహపూరిత వైఖరిలో మార్పు రాదు.

కరువుకు కేరాఫ్ అడ్రస్ అయిన సీమలో యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఉమ్మడి రాష్ట్రంలో నాటి సీఎం వై.ఎస్.రాజశేఖరరెడ్డి కడపలో బ్రహ్మణి ఉక్కు పరిశ్రమను నిర్మించాలని 2007 జూన్ 10న అంబవరం గ్రామ సమీపంలో శంకుస్థాపన చేశారు. రైతుల నుండి ఒక్క ఎకర భూ సేకరణ చేయకుండా అందుబాటులో వున్న 10 వేల ఎకరాల ప్రభుత్వ భూమిలో ఈ పరిశ్రమను నిర్మిస్తున్నామని ప్రకటించారు. పరిశ్రమను నిర్మించే బ్రహ్మణి స్టీల్ కంపెనీకి ఎకరం 18 వేల చొప్పున 10 వేల ఎకరాల భూమి అప్పగించారు. పరిశ్రమ ఒక్క అడుగు ముందుకు పడకపోయినా రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పాలకులు, వారి అనుచరులు వేల కోట్లు దండుకున్నారు. రాజశేఖరరెడ్డి మరణానంతరం రాష్ట్ర విభజన జరిగింది. రాష్ట్ర విభజన వల్ల నష్టపోయే ప్రాంతాల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం-2014లో కడపలో ప్రభుత్వ రంగంలోనే భారీ ఉక్కు పరిశ్రమను నిర్మిస్తామని అప్పటి కేంద్ర కాంగ్రెసు ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటి అధికార బిజెపి దానిని బలపరచింది. రాజశేఖరరెడ్డి శంకుస్థాపన చేసిన పదేళ్ళ తర్వాత విభజిత ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా చంద్రబాబు 2018లో ఎన్నికలకు సరిగ్గా ఐదు నెలల ముందు గండికోట రిజర్వాయర్ సమీపంలోని కంబాలదిన్నె గ్రామం వద్ద మరోసారి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం ప్రభుత్వమే 4 వేల ఎకరాల్లో ఉక్కు పరిశ్రమను నిర్మిస్తుందని ఆయన ప్రకటించారు. దాదాపు నాలుగున్నర సంవత్సరాలు కేంద్ర బిజెపికి మద్దతుదారుడిగానే కాకుండా, కేంద్ర ప్రభుత్వంలో టిడిపి భాగస్వామిగా వుంది. ఆ కాలంలో కడప ఉక్కు గురించి



కేంద్రంతో మాట్లాడి సాధించకుండా వారి బంధం చెడిన తర్వాత అప్పటి తన పార్టీ రాజ్యసభ సభ్యుడు సి.ఎం. రమేష్‌తో 2018 జూన్ 20న కడపలో నిరాహారదీక్ష చేయించి, ప్రభుత్వమే ఉక్కు పరిశ్రమను నిర్మిస్తుందని హామీ ఇచ్చి ఆ దీక్షా నాటకానికి తెర దించారు. ఆ నేపథ్యంలోనే 2018 డిసెంబర్ 27న ఉక్కు పరిశ్రమకు రెండవసారి శంకుస్థాపన జరిగింది. తర్వాత జగన్ మోహన్ రెడ్డి 2019 డిసెంబర్ 23న మూడోసారి శంకుస్థాపన చేశారు. పరిశ్రమ నిర్మాణంలో ప్రభుత్వరతో పాటు ప్రైవేటు భాగస్వామ్యానికి అవకాశం కల్పిస్తూ రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్స్ (ఆర్ఎఫ్‌పి) పద్ధతుల్లో గ్లోబల్ నోటిఫికేషన్ ఇచ్చారు. ఈ పరిశ్రమకు ప్రతి సంవత్సరానికి రెండు టిఎంసీల నీరు, నాలుగు లైన్ల రోడ్లు, రైలు మార్గం ఏర్పాటు కోసం టెండర్లు పిలిచారు. కాంట్రాక్టర్లకు పని దొరికింది. పాలకులకు కమీషన్లు అందాయి. పరిశ్రమ మాత్రం ఒక్క అడుగు ముందుకు పోలేదు. తిరిగి 2023 ఫిబ్రవరి 15న ఇదే ఉక్కు పరిశ్రమకు మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. నాలుగు సార్లు శంకుస్థాపన చేసినా పని ఒక్క అంగుళం కూడా ముందుకు జరగని ఏకైక పరిశ్రమ బహుశా ఇదేనేమో! వెనుకబడిన ప్రాంతాల గురించి మొసలి కన్నీరు కారుస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో, పరిశ్రమ పేరుతో కాంట్రాక్టు పనుల్లో కమిషన్లలో కోట్లు కొల్లగొట్టడానికి, ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికి శంకుస్థాపనలు చేస్తూ రాయలసీమ ప్రజలను పాలక పార్టీలు పదేపదే మోసం చేస్తున్నాయి. రాష్ట్ర విభజన చట్టంలో రూపొందించిన అంశాలపై ఆనాడు కేంద్రంలో ప్రతిపక్ష పార్టీగా బీజేపీ నానా రగడ చేసింది. ప్రత్యేక హోదాతో పాటు, కడప ఉక్కు పరిశ్రమ గురించి నాడు తెలుగుదేశం, పవన్, జగన్‌తో కలిసి తిరుపతి సభలో ప్రధానమంత్రి హామీ ఇచ్చారు. ఆ తర్వాత మాటల గారడీకి తెరలేపింది. కడపలో ప్రభుత్వ రంగంలో ఉక్కు పరిశ్రమ నిర్మించడం సాంకేతికంగా, ఆర్థికంగా లాభదాయకం కాదని సన్నాయి నొక్కులు నొక్కింది. సొంత గనులు లేకుండా ఉక్కు పరిశ్రమ నిర్మించలేమని మరో వాదన తెచ్చారు. 'సెయిల్' అధ్యయనం పేరుతో కడప ఉక్కు పరిశ్రమ నష్టాదాయకమని చెప్పారు. ఈ వితండ వాదనలు చేస్తున్న కేంద్ర బిజెపి ని నాటి అధికార తెలుగుదేశం, ప్రతిపక్ష వైసిపి కనీసంగా కూడా ప్రశ్నించలేదు. పార్లమెంట్‌లో నిలదీసి ఉక్కు పరిశ్రమ సాధనకు ఉద్యమం చేయలేదు. కలిసిమెలసి వున్నకాలం పూర్తయిన తర్వాత తెలుగుదేశం నాయకులు కేంద్రాన్ని విమర్శించడం ప్రారంభించారు. కడపలో ప్రభుత్వ రంగంలో ఉక్కు పరిశ్రమ స్థాపిస్తామని, రాయసీమలో రెండో రాజధాని, కర్నూలులో హైకోర్టు ఏర్పాటు, సాగునీటి ప్రాజెక్టులకు 20 వేల కోట్ల నిధులు అంటూ 16 డిమాండ్లతో కూడిన రాయలసీమ డిక్లరేషన్‌ను బిజెపి 2018 ఫిబ్రవరి 22న కర్నూలులో ప్రకటించింది.

దీనికి ప్రతిగా 'ప్రజలను మభ్యపెట్టడంలో దిట్టలు మోడీ, అమిత్‌షాలని టిడిపి ఎంపీ గల్లా జయదేవ్ తీవ్రంగా విమర్శించారు. వెంటనే బిజెపి రాయలసీమ వాదన అందుకుంది.ల్గ÷సిపి అధికారంలో వున్నంతకాలం కేంద్ర బిజెపికి పార్లమెంట్‌లో అండగా నిలచింది. వినాశకర బిల్లులు, విధానాలన్నింటినీ బలపరచింది. రాష్ట్రంలో అమలుచేసేందుకు అతి ఉత్సాహాన్ని ప్రదర్శించింది. ఇంతా చేసి కడపకు ఉక్కు పరిశ్రమను మాత్రం సాధించలేకపోయింది. టిడిపి, జనసేన పార్టీలు బిజెపి తో జతకట్టిన వెంటనే కడప ఉక్కు పరిశ్రమ వైసిపికి గుర్తుకు వచ్చింది. కేంద్రం కడప ఉక్కును అడ్డుకుందని వైసిపి నాయకులు విమర్శించడం ప్రారంభించారు. ఎన్నికల సందర్భంగా చంద్రబాబు నాయుడు కడప ఉక్కు గురించి హామీ ఇచ్చిన విషయం కడప జిల్లాలో రెండు ఎంఎల్ఏ సీట్లకు పోటీ చేసిన బిజెపికి తెలియదా? అప్పుడు ఉక్కు పరిశ్రమ సాధ్యంకాదని ఎందుకు చెప్పలేదు? రాష్ట్రం కోసం ఎవరినైనా ప్రశ్నిస్తా అని చెప్పిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కడప ఉక్కు లేదని కేంద్రమంత్రి పార్లమెంట్‌లో చెబుతుంటే ఎందుకు కేంద్రాన్ని ప్రశ్నించరు?

## గుండెపోటుతో
# బుగ్గారం ఎంపీడీఓ మృతి

**- ఎంపీడీఓ మృతికి పలువురి సంతాపం**



**జగిత్యాల :** : జిల్లాలోని బుగ్గారం ఎంపీడీఓ గా విధులు నిర్వర్తిస్తున్న మాడిశెట్టి శ్రీనివాస్ గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని పలువురు నాయకులు, ఉద్యోగులు పేర్కొన్నారు. శనివారం రాత్రి కరీంనగర్ లోని ఆయన నివాసంలో ఎంపీడీఓ శ్రీనివాస్ కు గుండె పోటురావడంతో హుటాహుటిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారని అయినా ఆయనను కాపాడుకోలేక పోయామని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా రోదిస్తూ తెలిపారు.ఫిబ్రవరిలో జరిగిన బదిలీల్లో శ్రీనివాస్ బుగ్గారం ఎంపిడిఓగా బదిలీపై వచ్చి అంకితభావంతో విధులు నిర్వర్తించారని ఎంపీడీఓ కార్యాలయ సిబ్బందితో పాటు ఎంపిఓ అఫ్జల్ మియా, పంచాయితీ కార్యదర్శులు, కారోబార్లు, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, వివిధ పార్టీల నాయకులు శ్రీనివాస్ సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో జగిత్యాల జిల్లాలోని తోటి అధికారులతో, తన సిబ్బందితో గడిపి ఆయన అకాల మరణం చెందడంతో ఉద్యోగులు, నాయకులు, ప్రజలు,గ్భ్భాంతికి లోనయ్యారు.

ఎంపీడీఓ శ్రీనివాస్ మృతి చెందిన విషయం తెలుసుకున్న బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్,బుగ్గారం మాజీ జెడ్పిటిసి బాధినేని రాజేందర్ లు, బుగ్గారం ఎంపిఓ అఫ్జల్ మియా, పంచాయితీ కార్యదర్శులు,ఇతర ఉద్యోగులు ఆదివారం కరీంనగర్ లోని ఆయన నివాసానికి భౌతిక కాయానికి పూల మాల వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి శ్రీనివాస్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు.ఎంపీడీఓ శ్రీనివాస్ మృతి పట్ల జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు, చందయ్యపల్లె మాజీ సర్పంచ్ ఎన్నం కిషన్ రెడ్డి,జాతీయ ఉపాధిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం రమేష్,జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా అధ్యక్షులు నక్క గంగారాం, మండల కాంగ్రెస్ నాయకులు నగునూరి నర్సా గౌడ్, జంగ శ్రీనివాస్, రాజశేఖర్, సమీద్,పంచాయితీ కార్యదర్శులు, కారొబార్లు, కార్యాలయ సిబ్బంది, నాయకులు గట్టు గంగారాం,డాక్టర్. నక్క రాజు, నక్క జితేందర్, శ్రీనివాస్, రాజేందర్ రావు, అశోక్ రావు, తదితరులు సంతాపం ప్రకటించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

# ఐటమ్‌సాంగ్స్ ఇక చేయను



'కిస్సిక్' అంటూ 'పుష్ప2'లో శ్రీలీల చేసిన సందడి అంతా ఇంతాకాదు. తనందులో చేసింది ఓ పాటే అయినా.. హీరోయిన్‌కి వచ్చినంత పేరొచ్చింది. అయితే.. ఫిల్మ్ వర్గాల సమాచారం ప్రకారం శ్రీలీల కెరీర్‌లో తొలి ఐటమ్ సాంగ్.. చివరి ఐటమ్ సాంగ్ కూడా 'కిస్సిక్' సాంగేనట. ఇక జీవితంలో తను ఐటమ్ నంబర్ చేయదని తెలుస్తున్నది. నిజానికి చిరంజీవి 'విశ్వంభర'లో కూడా ఓ ఐటమ్ సాంగ్‌కి శ్రీలీలను అడిగారు.ఆ ఆఫర్‌ని తను సున్నితంగా తిరస్కరించిందని ఫిల్మ్‌వర్గాల భోగట్టా. అయితే.. 'పుష్ప2'కు ఉన్న క్రేజ్‌ని దృష్టిలో పెట్టుకొని, తొలి పార్ట్‌లో సమంత ఐటమ్‌సాంగ్ చేసింది కాబట్టి, మలి పార్ట్‌లో తాను చేయడం సబబేనని భావించి ఈ పాటను శ్రీలీల అంగీకరించిందని తెలుస్తున్నది. రీసెంట్‌గా ఇలాంటి ఆఫర్లు ఎన్ని వస్తున్నా.. ఎంత పారితోషికాన్ని ఆఫర్ చేస్తున్నా శ్రీలీల మాత్రం కేర్ చేయడం లేదట. 'చేస్తే హీరోయిన్‌గానే చేస్తా.. లేకపోతే ఖాళీగా ఉంటా.. అంతేకానీ.. ఐటమ్ సాంగ్స్ మాత్రం చేయను' అని ఖరాకండీగా చెప్పేస్తున్నదట. ఈ నెల 25న నితిన్‌కు జోడీగా ఆమె నటించిన 'రాబిన్‌హుడ్' సినిమా విడుదల కానుంది. అంతేకాక, తమిళంలో శివకార్తికేయన్‌తో కూడా ఓ సినిమా చేస్తున్నది శ్రీలీల.

# రష్మిక మందన్నా

## ది గర్ల్‌ఫ్రెండ్‌కు విజయ్ దేవరకొండ సపోర్ట్

పుష్ప 2 ది రూల్ సక్సెస్‌ను ఫుల్ ఎంజాయ్ చేస్తోంది నేషనల్ క్రష్, కన్నడ సోయగం రష్మిక మందన్నా బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్న ఈ భామ లీడ్ రోల్‌లో నటిస్తోన్న సినిమా ది గర్ల్‌ఫ్రెండ్ టాలీవుడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు.ఈ మూవీకి స్టార్ యాక్టర్ విజయ్ దేవరకొండ సపోర్ట్ ఇవ్వబోతున్నాడని ఇప్పటికే ఓ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా దీనికి సంబంధించి అధికారిక ప్రకటన బయటకు వచ్చింది. ఇప్పటికే అనౌన్స్‌మెంట్ వీడియో అందరి ఫోకస్ తన వైపు తిప్పుకుంటున్న రష్మిక ఇక టీజర్‌తో సందడి చేయనుంది. ఈ మూవీ టీజర్‌ను రౌడీబాయ్ రేపు (డిసెంబర్ 9)ఉదయం 11:07 గంటలకు లాంచ్ చేయనున్నాడు. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. బాయ్‌ఫ్రెండ్ విజయ్ దేవరకొండ రష్మిక టీజర్ లాంచ్ చేస్తుండటంతో అభిమానుల్లో క్యూరియాసిటీ పెరిగిపోతుంది. ఇంతకీ టీజర్‌ఎలాంటి కంటెంట్ ఉండబోతుందనేది ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అభిమానులు, మూవీ లవర్స్. ఈ చిత్రంలో చికాగో భామ అనూ ఇమ్మాన్యుయేల్ కీ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ యాక్టర్ దీక్షిత్ శెట్టి కీలక పాత్ర పోషిస్తున్నాడు.అల్లు అరవింద్ సమర్పణలో మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై విద్య కొప్పినీడి, ధీరజ్ మొగిలినేని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి పాపులర్ మలయాళ మ్యూజిక్ డైరెక్టర్ హేశమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తుండటంతో ఆల్బమ్‌పై అంచనాలు





## ఘనంగా మలయాళ నటుడు

# జయరాం కొడుకు పెళ్లి

మలయాళ స్టార్ నటుడు జయరాం ఇంట్లో పెళ్లి బాజాలు మోగాయి. జయరాం కుమారుడు, యువ నటుడు కాళిదాస్ జయరాం ఓ ఇంటివాడయ్యాడు. తన స్నేహితురాలు మోడల్ తరిణీ కళింగరాయర్‌ను కాళిదాస్ పెళ్లి చేసుకున్నాడు. కేరళలోని గురువాయూర్ శ్రీకృష్ణ దేవాలయంలో ఆదివారం ఉదయం ఈ పెళ్లి జరుగగా.. ఈ వేడుకకు ఇరు కుటుంబ సభ్యులతో పాటు కేంద్ర పర్యాటక సహాయ మంత్రి సురేశ్‌గోపి దంపతులు.. పలువురు సినీ ప్రముఖులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు. ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫొటోలు చూసిన అందరూ కాళిదాస్, తరిణీ కళింగరాయర్‌లకు శుభాకాంక్షలు చెబుతున్నారు.పావ కద్దైగల్ (2020) హ్యాపీ సర్దార్ (2019) విక్రమ్ (2022), 'ఇండియన్ 2', 'ధనుష్ 50' చిత్రాలతో కాళిదాస్ జయరాం మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక కమల్ హాసన్ నటించిన 'విక్రమ్' సినిమాలో ప్రభంజన్ పాత్రలో కాళిదాస్ అలరించారు. విక్రమ్ సినిమాలో కాళిదాస్ క్యారెక్టర్ ఉండేది కొద్దిసేపే అయిన తన నటనతో మంచి మార్కులు సంపాదించాడు. మరోవైపు తరణీ మోడల్‌గా రాణిస్తుంది. మిస్ యూనివర్స్ ఇండియా 2021 పోటీల్లో ఆమె మూడో రన్నరప్‌గా నిలిచింది.

## ఓటీటీలోకి వచ్చేసిన

# సూర్య కంగువ

తమిళ అగ్ర కథానాయకుడు సూర్య ప్రధాన పాత్రల్లో నటించిన పీరియాడిక్ యాక్షన్ డ్రామా కంగువ స్టూడియో గ్రీన్ అధినేత కేఈ జ్ఞానవేల్ ఈ సినిమాను నిర్మించగా.. సిరుత్తై శివ దర్శకత్వం వహించాడు. ఈ చిత్రం నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఫస్ట్ షో నుంచే ఈ మూవీకి మిక్స్‌డ్ టాక్ రావడంతో బాక్సాఫీస్ వద్ద ఘోర పరజయం అందుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం విడుదల నెల కూడా కాకుండానే ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం ప్రస్తుతం తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. దిశా పటానీ, బాబీ డియోల్, యోగి బాబు కీలక పాత్రల్లో నటించగా.. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. రష్యాకు చెందిన కొందరు శాస్త్రవేత్తలు కొందరు పిల్లలను బంధించి, వారిపై ప్రయోగాలు చేస్తుంటారు. వారి నుంచి ఓ పిల్లాడు తప్పించుకోవడంతో ఈ కథ మొదలవుతుంది. తప్పించుకున్న పిల్లాడు ఫ్రాన్సిస్(సూర్య) దగ్గరకు చేరతాడు. ఆ పిల్లాడెవరో ఫ్రాన్సిస్‌కి తెలీదు. కానీ ఇబ్బందుల్లో ఉన్నాడని అర్థం చేసుకుంటాడు. రష్యన్ దుండగలు ఆ పిల్లాడ్ని వెంబడిస్తుంటారు. ఫ్రాన్సిస్ కాపాడుతుంటాడు. అసలు ఆ పిల్లాడెవరు? ఫ్రాన్సిస్ దగ్గరకే ఎందుకు చేరాడు? ఫ్రాన్సిస్‌కీ ఈ పిల్లాడికీ ఉన్న సంబంధం ఏంటి? అసలు 'కంగువ' అంటే ఎవరు? ఈ ప్రశ్నలన్నింటికీ



# మా కుటుంబంపై

## బురద జల్లకండి : మోహన్‌బాబు



టాలీవుడ్ సీనియర్ కథానాయకుడు మంచు మోహన్ బాబుపై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయినట్లు ఉదయం నుంచి వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై మోహన్ బాబు స్పందించాడు. మా మీద వస్తున్న వార్తలు అబద్ధమని.. ఇటువంటి అసత్య ప్రచారలు చేయొద్దంటూ వార్తలు రాసిన పలు మీడియాలకు సూచించింది.అసలు ఏం జరిగిందంటే.. మంచు ఇంట్లో వివాదం చెలరేగినట్లు ఉదయం నుంచి వార్తలు వైరల్ అయ్యాయి. తనపై, తన భార్యపై తన తండ్రి మంచు మోహన్ బాబు దాడి చేశారని మంచు మనోజ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడని.. గాయాలతోనే పీఎస్‌కి వెళ్లిన మనోజ్ మోహన్ బాబుపై హైదరాబాద్‌లోని పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదును అందించినట్లు వార్తలు వచ్చాయి. మరోవైపు మోహన్ బాబు కూడా మనోజ్‌పై ఫిర్యాదు చేసినట్లు వార్తలు వచ్చాయి. తన కొడుకు మంచు మనోజ్ తనపై దాడి చేశాడని మోహన్ బాబు ఫిర్యాదు చేసినట్లు న్యూస్ వైరల్ అయ్యింది. ఆస్తులు, స్కూల్ వ్యవహారం విషయంలో ఈ గొడవ అయినట్లు పలు కథనాలు వచ్చాయి.

## మూడు రోజుల్లో

# రూ.200 కోట్లు..

### - బాలీవుడ్‌లో బీభత్సం సృష్టిస్తున్న పుష్ప 2..




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన క్రేజీ సీక్వేల్ పుష్ప 2 ది రూల్ బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తుంది. ఈ సినిమా హిందీలో షారుఖ్ ఖాన్ జవాన్ పేరిటా ఉన్న రికార్డును బద్దలుకొట్టిన విషయం తెలిసిందే.హిందీలో జవాన్ సినిమా ఫస్ట్ డే రూ.65 కోట్ల కలెక్షన్స్ రాబట్టగా.. ఫస్ట్ రోజు ఆ రికార్డును అధిగమించాడు అల్లు అర్జున్. మొదటి రోజు రూ.72 కోట్ల కలెక్షన్లు రాబట్టిన విషయం తెలిసిందే. తాజాగా మూడో రోజు ఏకంగా రూ.74 కోట్ల వసూళ్లను రాబట్టింది. దీంతో మొదటి రోజు సాధించిన రూ.72 కోట్ల కలెక్షన్లు అధిగమించి తన రికార్డును తానే తిరగరాశాడు. దీంతో హిందీలో మూడు రోజుల్లో ఈ చిత్రం రూ.205 కోట్లు రాబట్టిన తొలి తెలుగు చిత్రంగా నిలిచింది. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 12000 వేలకు పైగా థియేటర్లలో విడుదలైన విషయం తెలిసిందే.

## అసెంబ్లీలో రేవంత్ సర్కారును

# నిలదీస్తామన్న కేటీఆర్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ప్రజా సమస్యలపై అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్. తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మార్చడంపై ఆయన మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమ చరిత్ర, అస్థిత్వంపై అవగాహన లేకుండా.. బాధ్యతారాహిత్యంగా కాంగ్రెస్ సర్కారు వ్యవహరిస్తోందని కేటీఆర్ విమర్శించారు. ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల మనోభావాలను గాయపరుస్తోందని ప్రజల ఆవేదనకు బీఆర్ఎస్ గొంతుకగా నిలుస్తుందని కేటీఆర్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై అసెంబ్లీ, మండలిలో నిలదీస్తామన్నారు. గ్రామ పంచాయతీలలో నిధుల కొరతను ప్రశ్నించారు. సర్పంచులు, మాజీ సర్పంచులకు బిల్లులు చెల్లింపులు జరగడం లేదని మండిపడ్డారు. పల్లెప్రగతి ద్వారా దేశంలో అత్యుత్తమ గ్రామాలుగా తెలంగాణ గ్రామాలు నిలిచినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు పల్లె అభివృద్ధిని దెబ్బతీస్తున్నాయని విమర్శించారు కేటీఆర్. దళితబంధు పథకం అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. అందుకే చెల్లింపులు జరగడం లేదన్నారు. రైతుబంధు రెండో విడత నిధుల విడుదల ఆలస్యం రైతుల కష్టాలను పెంచిందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో 420 హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, లక్ష కోట్ల బడ్జెట్ వంటి హామీలను అమలు చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీపైనా బీఆర్ఎస్ ప్రశ్నిస్తుందన్నారు. మరోవైపు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలపై నిలదీయాలంటూ బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసంలో జరిగిన ఈ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సోమవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై కేసీఆర్ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. ఏడాదిగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ప్రజావ్యతిరేక విధానాలు, ఆయా వర్గా ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను అసెంబ్లీ వేదికగా ఎత్తిచూపేందుకు అనుసరించాల్సిన వ్యూహంపై కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశాలకు రావాలని, అంశాలవారీగా ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలన్నారు కేసీఆర్. ఉద్యమంలో తెలంగాణ తల్లి అందించిన స్ఫూర్తిని వివరించాలన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్చడం మూర?త్వమని కేసీఆర్ మండిపడ్డారు. ప్రభుత్వాలు చేయాల్సిన పనులు ఇవేనా? మార్పులు చేసుకుంటూ పోతే ఎలా? అని ప్రభుత్వాన్ని నిలదీశారు.




## కుమ్మరిగూడ ముత్యాలమ్మ దేవాలయా పున ప్రతిష్ట పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్



సికింద్రాబాద్(ప్రశ్న న్యూస్) కుమ్మరి గూడ లోని ముత్యాలమ్మ దేవాలయ పునర్నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నట్లు కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ స్పష్టం చేశారు. కుమ్మరిగూడ లోని ముత్యాలమ్మ దేవాలయంలో దేవాదాయశాఖ ఆధ్వర్యంలో విగ్రహ పునః ప్రతిష్టాపన కార్యక్రమం ఈనెల 11న నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో పాటు హైదరాబాద్ ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఇటీవల ఉన్మాది చేతిలో ఆలయ విగ్రహం ధ్వంసమైన నేపథ్యంలో భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని ఆలయ పునర్నిర్మాణ పనులను ప్రభుత్వం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఘటనకు బాధ్యుడైన వ్యక్తిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ దేవాలయ పునర్నిర్మాణ పనులు చివరి దశకు వచ్చిన నేపథ్యంలో కంటోన్మెంటల్ శాసనసభ్యుడు శ్రీ గణేష్ ఆలయంలో జరుగుతున్న పనులను పర్యవేక్షించి, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

## ప్రజా విజయోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ గణేష్



సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన భూషణ సందర్భంగా చేపట్టిన విజయోత్సవాల్లో కార్యక్రమంలో భాగంగా కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మొండా డివిజన్లో ఉన్న చనా నర్సింగంలో చెన్నై నర్సింగ్ హెూమ్ ప్లే గ్రౌండ్లో నిర్వహించారు కాంగ్రెస్ నాయకుడు సంతోష్ యాదవ్ నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 500 మహిళలు పాల్గొన్నారు అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా మహిళలకు చీరలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయి అనీ ఆహ్వానితులకు వివరించారు ఎమ్మెల్యే శ్రీ గణేష్ అలాగే తనపై నమ్మకం పెట్టుకొని ఓటు వేసి తనను గెలిపించానా ప్రజలందరికీ ఎప్పుడు రుణపడి ఉంటానని ఎమ్మెల్యే అన్నారు మరియు ఇలాంటి చక్కని కార్యక్రమం ఏర్పాటు చేసిన సంతోష్ యాదవ్ పార్టీ కోసం ఎంతో కష్టపడుతూ నిరంతరం ప్రజా సమస్యలు తన దృష్టికి తీసుకువస్తూ చురుగ్గా ముందుకు సాగుతున్నాడు ఇలానే కష్టపడి కాంగ్రెస్ పార్టీకి మీ సేవలు అందించి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలి అని అలాగే స్థానిక సమస్యలు దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు చక్కని కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు

# మహిమ గల దేవుడు మల్లన్న

## - కోరిన వారికి కోరినంత, కోరని వారికి కొండంత



ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ దమ్మన్నపేట గ్రామంలో మల్లన్న జాతర ఘనంగా నిర్వహిస్తున్న భక్తులు ఈ మల్లన్న జాతరకు 15 రోజుల ముందుగా తగిన ఏర్పాట్లు ప్రతి కుటుంబం నుంచి ఒకరు నిలబడి నిర్వహిస్తారు, మూడు రోజుల జాతర మొదటి రోజు దేవుని కళ్యాణం కుంకుమార్చన యజ్ఞం యాగాధలు బోనాలు నిర్వహించి చివరి రోజు జాతర నిర్వహిస్తున్నాం అన్న ప్రసాద సత్రం చివరి రోజు నిర్వహిస్తామన్నారు.

ఈ జాతర సందర్భంగా గ్రామం నుండి ప్రతి ఒక్కరూ హారతి కర్పూరాలు వెలిగించుకొని డప్పుల మంగళవాద్యాలతో మల్లన్న నిలిచిన సన్నిధానం కి బోనాలతో వచ్చి పూజ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు మాట్లాడుతూ ఈ దేవుడు తరతరాల నుంచి మా తాత ముత్తల నుంచి ఉన్న దేవుడు కావున ఈ ఊరి జనం ఇప్పుడు అందరూ ఏకమై ఊరివారు కూడా కలిసి జాతరను నిర్వహించడానికి నడుము కట్టి జాతర ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు నాయిడి బక్కన్న, నాయిడి గణేష్ యాదవ్ సంఘం గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## డీజిల్ దొంగలను పట్టుకున్న పోలీస్




డిచ్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లాలో తేదీ 08.12.2024 నాడు డిచ్పల్లి మండలం సుద్దపల్లి గ్రామం,డిచ్పల్లి ఖిల్లా వద్దగల సెల్ టవర్ల యొక్క జనరేటర్ ల నుండి డీజిల్ ని దొంగతనం చేసిన ఇద్దరు నిందితులను పట్టుకోవడం జరిగింది.వారు ఇందల్వాయి మండలానికి చెందిన తిరుమన్పల్లి గ్రామస్థులు 1 మహమ్మద్ సమీర్ 2 కలిగొట్ సాకలి కార్తీక్, వీరిద్దరూ మరొక మైనర్ తో కలిసి డిచ్పల్లి మండలం,ఇందల్వాయి మండలం, జక్రాన్పల్లి మండలం,సదాశివ నగర్ మండలం,ఇతర చుట్టు పక్కల మండలాలలో గల సెల్ టవర్ల యొక్క జనరేటర్ల నుండి డీజిల్ ను దొంగతనం చేసి బయట వేరే వ్యక్తులకు అమ్ముకునేవారు, వీరు ఇప్పటి వరకు నాలుగు మండలాలలో కలిపి అందజ 900 లీటర్ల వరకు డీజిల్ ను దొంగిలించినారు. ఇట్టి నేరస్తులను గౌరవ కోర్టు యందు హాజరు పరచగా, గౌరవ కోర్టు వారు నేరస్తులను రిమాండ్ కు తరలించడమైనదని తెలిపారు.

# మార్పు అంటే ఇదేనా?

- ఎవరిని ఉద్ధరించారని విజయోత్సవాలు
- కల్లబొల్లి మాటలతో కాలం వెల్లదీస్తున్నారు.
- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..



**జగిత్యాల** ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన కల్లిబొల్లి మాటలతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కాలం వెళ్ళదీస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేయడానికి విజయోత్సవాలు అంటూ ప్రయత్నిస్తోందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు.నేడు పెగడపెల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ 2023 అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అడ్డగోలుగా హామీలిచ్చి మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అంటూ ఏడాదిలో చేసిన మార్పు టిఎస్ ను టిజీ గా, నంది అవార్డులను గద్దర్ అవార్డులుగా, ప్రగతి భవన్ ను ప్రజా భవన్ గా, గతంలో రూపొందిందించిన తెలంగాణా తల్లి విగ్రహం కల్వకుంట్ల కవితను పోలి ఉందని అట్టిదానిని సోనియాగాంధీ రూపంలో మార్చి చేతిలో బతుకమ్మ నెత్తిన కిరీటం తీసేసి చేతి గుర్తుకు ఓటయ్యండి అనే పద్దతిలో విగ్రహాన్ని రూపొందించి కాకతీయుల కాలంలో రెడ్లకు వ్యతిరేకంగా ప్రతాపరుద్రుడు పోరాడాడని కాకతీయ కళాతోరణంతో కూడిన రాజముద్రను మార్చారే తప్ప ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పు లేదని మార్పు అంటే ఇదేనా అని ప్రశ్నించారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం 9 డిసెంబర్ 2023 తారీకు సోనియా జన్మదినం సందర్భంగా ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి 100 రోజులు అంటూ దాటవేసి ఇప్పుడు కోర్రీలు పెడుతున్నారని అధికారంలోకి వచ్చాక మొదటి సంతకం ధరణి పోర్టల్ రద్దు అని చెప్పి ఇంతవరకు రైతుబందు వేయకుండా రెండు లక్షలు రుణమాఫీ చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు .ఇప్పటివరకు తెలంగాణాలో వందలాది మంది రైతులు చనిపోతే ఒక్కరికి కూడా రైతు బీమా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ తరుగు లేకుండా కొనుగోలు చేయడం క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు సన్నాలకు మాత్రమే అంటూ తెలంగాణా రైతులను మోసం చేసిందని అన్నారు.రెండవ విడత ఆర్వోఆరు సాదాబైనామాలు 12 లక్షల దరఖాస్తులు రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న పట్టించుకోవడం లేదన్నారు.మహిళలకు తులం బంగారం నెలకు 2500 రూపాయలు పెన్షన్ల పెంపు ఉపాధి కూలీలకు సంవత్సరానికి 12,000.ఆటో డ్రైవర్లకు ఏడాదికి 12,000 నియోజకవర్గానికి 4000 ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామంటూ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి అన్ని రంగాలలో వైఫల్యం చెందినందుకా విజయోత్సవాలు అంటూ ప్రజాధనం దుర్వినియోగం చేసి పార్టీ ప్రచారం చేసుకోవడానికి మాత్రమే ఉపయోగ పడుతాయని వీటివల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలే బిజెపి విజయానికి నాంది పలుకనున్నాయని అన్నారు.

## ధర్పల్లి మండల కేంద్రానికి కొత్తగా 108 అంబులెన్స్




ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రనికి శనివారం నాడు నూతనంగా 108 ఆంబులెన్స్ మంజూరు అయ్యిందని మెడికల్ ఆఫీసర్ డాక్టర్.సుశాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు అత్యవసర పరిస్థితుల్లో ఆంబులెన్స్ సర్వీసు కావాలంటే సిరికొండ, ఇందల్వాయి లేదా డిచ్ పల్లి నుండి అంబులెన్స్ మనకు అందుబాటులో ఉండేది కానీ ఇప్పటినుండి ధర్పల్లి మండల కేంద్రంలో నూతనంగా 108 అంబులెన్స్ అందుబాటులో ఉంటుందని, తద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ప్రజలకు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ధర్పల్లి మండల ప్రజలు అంబులెన్స్ వచ్చిన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

# మాఫియా చేతిలో బియ్యం రేటు

**-ఇంటింటికి తిరిగి కొంటున్న రేషన్ బియ్యం**
**- హైదరాబాదులో విచ్చలవిడిగా రేషన్ బియ్యం దందా అరికట్టేది ఎవరు**
**- అధికారులతో రేషన్ మాఫియా చేతులు కలిపిందా.?**
**- పోలీస్ నిఘా వ్యవస్థ రేషన్ మాఫియాని అరికట్టడంలో విఫలమైందా.?**
**- సివిల్ సప్లై అధికారులకు మాఫియాతో సంబంధాలు ఉన్నాయా.?**





**హైదరాబాద్ (ప్రశ్నన్యూస్)** గ్రేటర్ హైదరాబాదులో మాఫియా చేతిలో రేషన్ బియ్యం తందా యదేచ్ఛగా జరుగుతుంది. గల్లీకో రేటు పలుకుతున్న రేషన్ బియ్యం, ఒకప్పుడు రేషన్ బియ్యాన్ని ప్రతి ఒక్కరూ తీసుకొని తినేవారు. ఇప్పుడు కల్చర్ మారింది, ఇంట్లో పిల్లలు ఉద్యోగాలు చేశాడంతో రేషన్ బియ్యాన్ని తినకుండా రేషన్ షాపులో నుంచి తెచ్చుకొని బజార్లో మార్కెట్లో కిలో 15 నుంచి 20 రూపాయలకు దళారులకు రేషన్ బియ్యాన్ని అమ్ముతున్నారు. దళారులు సైతం నంబర్ ప్లేటు లేని వాహనాలతో వచ్చి ఇంటి ముందే కొనుగోలు చేస్తున్న పట్టుకునే నాధుడే కరవయ్యాడు. ఒకటో తేదీ నుంచి 20వ తేదీ లోపు రేషన్ షాప్ లో బియ్యాన్ని ప్రజలకు అందిస్తున్నారు. కానీ ఆ బియ్యాన్ని ప్రజలు బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటూ ప్రభుత్వము ఫ్రీగా ఇచ్చిన బిర్యాని అమ్ముకోవడం చూస్తుంటే ప్రభుత్వం పేదలకు అందిస్తున్నటువంటి ఈ బియ్యాన్ని దళారులు పెద్ద వ్యాపారం గా మలిచి సొమ్ము చేసుకుని ఇతర రాష్ట్రాలకు హొటల్లకు టిఫిన్ సెంటర్లకు వివిధ షాపుల్లోకు ఈ బియ్యాన్ని విక్రమిస్తున్నారంటే ఈ బియ్యానికి ఉన్న రేటు ఎంతో ఇట్టే అర్థమవుతుంది. గ్రేటర్ హైదరాబాదులో ప్రతి గల్లీలో బియ్యం మాఫియా కేటుగాళ్లు గుండాలుగా మారి విచ్చలవిడిగా రేషన్ బియ్యాన్ని విక్రమించి సొమ్ము చేసుకుంటున్న పోలీసులు నిఘా వ్యవస్థ వీరి ఆగడాలను అడ్డుకట్ట వేయకపోవడం చూస్తుంటే అధికారులు కూడా బియ్యం మాఫియా గుండాలతో చేతులు కలిపారా.? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాదులో చీమ కుట్టిన నిఘవ్యవస్థ పటిష్టంగా ఉంది అని చెప్పుకునే ఉన్నత అధికారులు బియ్యం మాఫియాని అరికట్టడంలో ఎందుకు విఫలమవుతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజల వద్ద నుంచి 15 నుంచి 20 రూపాయలకు స్వీకరించిన బియ్యాన్ని అధిక లాభాలకు అమ్ముకుంటూ దర్జాగా సొమ్ము చేసుకుంటూ కొంత డబ్బును స్థానికంగా ఉన్న అధికారులకు, రాజకీయ నాయకులకు బియ్యం మాఫియా గుండాలు అప్పచెప్పుతున్నారంటే బియ్యం మాఫియా గ్రేటర్ హైదరాబాద్ లో గల్లి గల్లి లో తన నెట్వర్క్ ను ఎలా పెంచుకుందో అర్థమవుతుంది.

## బియ్యం మాఫియా కట్టడిపై నిఘా వ్యవస్థ విఫలమా.?

బియ్యం మాఫియాని అరికట్టడంలో నిఘా వ్యవస్థ విఫలం చెందడానికి గల కారణం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రేషన్ షాపుల్లో బియ్యాన్ని ప్రజలు తీసుకోకుండా అక్కడే బియ్యాన్ని అమ్మేస్తున్నారని పేద ప్రజలకు ప్రభుత్వం అందించే బియ్యాన్ని దళారుల చేతికి చిక్కకుండా నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని, రేషన్ బియ్యం అమ్ముతూ ఎవరైనా దొరుకుతే చట్టపరంగా కఠిన శిక్షలు వేయాలని, ప్రతి గల్లీలో 15 సంవత్సరాల పైబడిన పిల్లలు బియ్యం కొనడానికి ఇంటింటికి వస్తున్నారని, బియ్యం మాఫియా పై ఎవరైనా అధికారులకు ఫిర్యాదు అందిస్తే వారిపై దాడులు జరుగుతున్నాయని, అంబర్ పేట లో సద్దాం విలేకరి పై కాచిగూడలో బియ్యం మాఫియా గుండాలు దాడి చేయడం అందుకు నిదర్శమని, దాడి చేసిన గుండాలకు రాజకీయ నాయకులు వత్తాసు పలకడం చూస్తుంటే రాజకీయ నాయకులకు కూడా ఈ బియ్యం మాఫియాలో వాటాలు ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. రేషన్ బియ్యాన్ని అమ్ముతూ దొరికిన వారిపై పీడియాట్ పెట్టాలని, దొరికిన వెంటనే స్టేషన్ బెయిల్ తీసుకొని యధావిధిగా రేషన్ బియ్యాన్ని అమ్ముకుంటూ యదేచ్ఛగా తిరుగుతున్నారని, ప్రభుత్వం అందిస్తున్న బియ్యాన్ని మాఫియా చేతికి పోకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని రేషన్ బియ్యం అమ్ముతూ ఎవరైనా పట్టుబడితే వారిపై పీడీ యాక్ట్ పెట్టాలని , అదేవిధంగా మళ్ళీ బియ్యం అమ్ముతూ దొరుకుతే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## బియ్యం మాఫియాను ప్రశ్నిస్తే దాడులే

బియ్యం మాఫియా పై స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేస్తే వారిపై దాడులు జరుగుతున్నాయని ఫిర్యాదు చేసిన వారి పేర్లను పోలీసులు బియ్యం మాఫియా గుండాలకు చెప్తున్నారని దానితో ఫిర్యాదు చేసిన వారిపై పత్రికలలో కథనాలు రాసిన రిపోర్టర్ల పై మాఫియా గుండాలో దాడి చేస్తూ వాళ్ళని చంపడానికి కూడా వెనుకాడడం లేదంటే మాఫియా ఎంత బలంగా కొనసాగుతుందో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి బియ్యం మాఫియా ని అరికట్టడంలో నిఘా వ్యవస్థ విఫలం చెందిందంటే ఉన్నతాధికారులు స్థానికంగా ఉన్న పోలీస్ అధికారులపై చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# పైన కుక్కల వ్యవహారం

# కింద పందుల స్వైర విహారం

## యాదగిరిగుట్టలో అడగడుగునా అధికారుల, సిబ్బంది నిర్లక్ష్యం

- మంత్రులు, ఎమ్మెల్యే లు రాగానే సేవలతో తరించడమే సమస్యలు ప్రస్తావన ఎక్కడ.?
- యాదాద్రి ఆలయంలో భక్తుల కోసం అరకొర సదుపాయాలు
- భక్తుల వద్ద సొమ్ము దోచుకుంటున్న అవుట్సోర్సింగ్ స్టాఫ్
- కనీస శుభ్రత పాటించని అన్నప్రసాదశాల పరిసరాలు

**(ఆర్ కె -ప్రశ్న న్యూస్ బ్యూరో)**



యాదాద్రి ఆలయంలో అధికారుల సిబ్బంది నిర్లక్ష్యం భక్తులను ఇబ్బందులకు గురిచేస్తుంది. యాదాద్రి ఆలయం పై కుక్కల స్వైర విహారం చోటు చేసుకుంటుంది. కుక్కలు పందులు ఆలయ ప్రాంగణంలో తిరుగుతున్నాయి. ఇక అన్నప్రసాద శాల పరిసర ప్రాంతాలలో కనీస శుభ్రత పాటించని సిబ్బంది. భక్తులకు రుచికరమైన అన్నప్రసాదనం అందించడంలో విఫలమైన యాదాద్రి ఆలయ సిబ్బంది. అసలే కొండకు అన్నప్రసాదశాలకు చాలా దూరం ఉండడంతో భక్తులు అంత దూరం వెళ్లడానికి కనీస సౌకర్యాలు లేక ప్రైవేటు హొటల్స్ లో భోజనాలు చేస్తున్నారు. వచ్చే అరకొర భక్తులకు కూడా తూతూ మంత్రంగా భోజనం ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంటున్నారు అధికారులు. కనీస పరిశుభ్రత కూడా పాటించకుండా భోజనశాలలో వంటలు నిర్వహిస్తున్నారని ఇక భక్తులకు అవే అన్న ప్రసాదాలు అందిస్తున్నారు. అయితే ఉప్పు ఎక్కువ లేకుంటే కారం ఎక్కువ అన్నట్లుగా రుచికరం లేని అన్న ప్రసాదాలను పిల్లలు, వృద్ధులు తినడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు.

### యాదగిరిగుట్ట అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోదా.?

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం దాటినా యాదాద్రి ఆలయ డెవలప్మెంట్ లో మాత్రం ఎలాంటి మార్పులు తీసుకురాలేదు.
ఆలయ అపరిశుభ్రత, అన్న ప్రసాదాల నిర్లక్ష్యం, భక్తులకు రవాణా సౌకర్యాలు, తుర్కపల్లి నుండి యాదగిరిగుట్ట వరకు రోడ్డు పూర్తి చేయకుండా అలాగే వదిలేయడం వంటి అనేక సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిలో పడటం లేదా.? యాదగిరిగుట్ట ఆలయం బాగోగుల విషయంలో వై టి డి ఏ అధికారులు నిద్రపోతున్నారా.? యాదగిరిగుట్ట అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### కోనేరు తలనీలాల వద్ద అధ్వాన్న పరిస్థితి

ఇక తలనీలాలు సమర్పించే ప్రదేశంలో తల తడుపుకోవడానికి కనీస నీటి సదుపాయాలు లేవు. బాత్రూం లు ఉన్న నల్లాలు అందుబాటులో లేవు. స్త్రీల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గదులలో ఉన్న తలుపులకు కూడా బోల్ట్ లు లేవు. భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో స్వామివారికి సమర్పించే తలనీలాల దగ్గర కూడా దోపిడీ జరుగుతుంది. మామూలుగా తలనీలాలు సమర్పిస్తే దాని టికెట్ ధర 50 రూపాయలు ఉంటుంది. తలనీలాలు తీసిన వాళ్ళు భక్తితో ఇవ్వాలంటూ భక్తులను అడుక్కోవడం ఏమిటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. తలనీలాలను కూడా పూర్తిగా తీయకుండా నామమాత్రంగా తీసి ఆదరాబాదరాగా పంపించి వేస్తున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే అక్కడ శుభ్రపరి చే సిబ్బంది భక్తుల వెంటపడి మరి చాయ్ డబ్బులు అంటూ అడుక్కోవడం పలువురి భక్తులకు ఆగ్రహాన్ని కల్పిస్తుంది. ఇలా అడుక్కోవడం చూస్తుంటే వారికి జీతాలు అందుతున్నాయో లేదో కూడా తెలియడం లేదు. లేక జీతాలు సరిపోక వారు భక్తుల నుండి ఇలా అడుక్కుంటున్నారా.? లేక కాంట్రాక్టర్ డబ్బులు తక్కువ ఇచ్చి వాళ్ల శ్రమని దోచుకుంటున్నాడా.? ఆలయ ఈఓకే తెలియాలని భక్తులు పేర్కొంటున్నారు.



## నడవలేని స్థితిలో ఆస్పత్రికి మంచు మనోజ్. మోహన్ బాబు కొట్టారా?



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మంచు మోహన్ బాబు కుటుంబ కలహాలు ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో హాట్ టాపిక్ గా మారాయి. తమ కుటుంబంలో ఎటువంటి గొడవ జరగలేదని తాము ఎవరం పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయలేదని మంచు మోహన్ బాబు కుటుంబం ప్రకటన ఇచ్చినప్పటికీ తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాలు మంచు మోహన్ బాబు ఫ్యామిలీలో కలహాలు ఏ స్థాయికి చేరాయో అర్థం అయ్యేలా చెబుతున్నాయి. కాలికి గాయంతో ఆస్పత్రికి మంచు మనోజ్ తాజాగా మంచు మోహన్ బాబు కుమారుడు సినీ నటుడు మంచు మనోజ్ కాలికి గాయంతో బంజారాహిల్స్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వెళ్లారు. ఆసుపత్రి వైద్యులు మనోజ్ కు పరీక్షలు నిర్వహించి ఆయనకు చికిత్స చేశారు. మనోజ్ ఆసుపత్రికి వెళ్ళిన సమయంలో ఆయన వెంట సతీమణి మౌనిక కూడా ఉన్నారు. అయితే మంచు మనోజ్ ఆసుపత్రికి వెళ్లిన విషయం తెలిసిన మీడియా ఆసుపత్రికి చేరుకొని మంచు మనోజ్ ను ప్రశ్నించగా దానికి ఆయన ఏ విధమైన సమాధానం ఇవ్వలేదు. భూమా మౌనిక కూడా ఏ మాత్రం సమాధానం ఇవ్వకుండా అక్కడి నుండి వెళ్ళిపోయారు. అయితే మంచు మనోజ్ నడవడానికి కూడా ఇబ్బంది పడుతూ ఆసుపత్రికి వెళుతున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఆస్తి తగాదాలతో మోహన్ బాబు ఫ్యామిలీ ఆస్తి తగదాల నేపథ్యంలో మోహన్ బాబు ఆయన తనయుడు మనోజ్ మధ్య గొడవ జరిగిందని మంచు మనోజ్ పైన మోహన్ బాబు దాడి చేశారని ఈ క్రమంలో మంచు మనోజ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారంటూ నిన్న ఉదయం నుంచి వార్తలు హల్చల్ చేస్తున్నాయి. అయితే అలాంటిదేమీ లేదని మీడియాలో అసత్య ప్రచారాలు చేయొద్దని మోహన్ బాబు కుటుంబం దీనిపైన స్పందించింది. అయినప్పటికీ మోహన్ బాబు ఇంటికి పోలీసులు వెళ్లడం, మంచు మనోజ్ కాలికి గాయంతో ఆసుపత్రికి వెళ్లడం వంటి పరిణామాలు వారింట్లో కలహాలకు అద్దం పడుతున్నాయి. నడవలేని స్థితిలో కాలికి గాయంతో మంచు మనోజ్ ఆసుపత్రికి వెళ్లడం పైన అటు సినీ వర్గాలలోను ఇటు మీడియాలోనూ మరోమారు చర్చ జరుగుతుంది. మంచు మనోజ్ ను నడవలేని స్థితికి మోహన్ బాబు కొట్టారా .. ఈ కారణంగానే ఆయన డయల్ 100 కు కంప్లైంట్ చేసి ఉంటారు అన్న చర్చ బయట జోరుగా సాగుతుంది.

## సిరియా అధ్యక్షుడు అసద్ దుర్మరణం

**- విమానాన్ని కూల్చేసిన రెబల్స్..!**




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ మరణించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఆయన తన కుటుంబంతో కలిసి ప్రయాణిస్తున్న విమానాన్ని తిరుగుబాటుదారులు కూల్చివేసినట్లు సమాచారం. అధ్యక్షుడు బషర్ అల్ అసద్ కుటుంబంతో కలిసి రాజధాని డమాస్కస్ నుంచి బయలుదేరిన కొంతసేపటి ఆ విమానం జాడ లేకుండా పోయింది. దాంతో రెబల్సే దాన్ని కూల్చివేసి ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సిరియాలో ప్రభుత్వ, ప్రభుత్వ వ్యతిరేక తిరుగుబాటుదార్ల కారణంగా గత 15 ఏళ్ల నుంచి రణరంగాన్ని తలపిస్తున్నది. రెండు వైపుల నుంచి భారీ సంఖ్యలో జనం ప్రాణాలు కోల్పోయారు. ఒకరిపై ఒకరు బాంబు దాడులు చేసుకుంటుండటంతో పెద్ద సంఖ్యలో అమాయక ప్రజలు కూడా మరణించారు. దేశమంతా రావణకాష్టంలా మారింది. సిరియా రాజధాని డమాస్కస్పై రెబల్స్ పట్టుబిగించడంతో అధ్యక్షుడు అసద్ కుటుంబంతో సహా పారిపోయేందుకు ప్రయత్నించి ప్రమాదం బారిన పడినట్లు తెలుస్తున్నది.

## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన..



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)బెనిఫిట్ షోకు ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌కు ఈ నెల 4న రాత్రి అల్లు అర్జున్ రాక సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి (39) అనే మహిళ మృతి చెందగా. ఆమె కుమారుడు శ్రీతేజ్ (9) గాయాలపాలయ్యాడని తెలిసిందే. శ్రీతేజ్ నిమ్స్?హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో ఇప్పటికే పోలీసులు అల్లు అర్జున్‌పై కేసు నమోదు చేశారు .
తాజాగా ఈ ఘటనలో పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. మృతురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. సెక్యూరిటీగార్డ్ సహా థియేటర్ యజమాన్యానికి చెందిన మరో ఇద్దరిని అరెస్ట్ చేశారు. దీనికి సంబంధించిన వివరాలను చిక్కడపల్లి ఏసీపీ వెల్లడించనున్నారు.

### అల్లు అర్జున్ రూ.25 లక్షలు సాయం..

ప్రేక్షకులకు వినోదాన్నిచ్చే సినిమా థియేటర్ వద్ద అలా జరగడం బాధగా ఉందని ఇప్పటికే అల్లు అర్జున్ తన ఆవేదనను వ్యక్తం చేశాడు. రేవతి గారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా.. ఎంత చేసినా ఆమె లేని లోటు తీర్చలేనిది. నా తరపున రూ.25 లక్షలు సాయం చేయాలని నిర్ణయించుకున్నానని.. ఆమెకు కుటుంబానికి అండగా నిలుస్తానని పేర్కొన్నాడు. సంధ్య థియేటర్ మూసివేతకు సిఫార్సు చేసినట్టు ఇప్పటికే ఓ పోలీస్ ఉన్నతాధికారి వెల్లడించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588